తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

## కొండపై జోరువాన
### -కొండల్లో జలపాతాలు

తిరుమల,డిసెంబర్ 3 ప్రభాతవార్తప్రతినిధి:



బంగాళాఖాతంలో మిచాంగ్ తుఫాన్ ప్రభావంతో రెండురోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో తిరుమలకొండపై బలమైన వర్షం కురుస్తోంది. కురుస్తున్న వర్షాలకు కొండల్లోంచి వరదనీరు తిరుమల ఘాట్‌రోడ్లపై, జలాశయాలకు చేరుతున్నాయి. భారీ వర్షాలతో తిరుమలలో ఆలయం పరిసరాలతోబాటు మాఢవీధులు, నడకమార్గాల్లోని దుకాణాలు, షాపింగ్ కాంప్లెక్స్ వెలుపల పుట్‌పాత్ దుకాణాలు పూర్తిగా ఆదివారం ఉదయం నుండి మూతబడ్డాయి. ప్రాజెక్టులకు వరదనీరు చేరుతోంది. దీంతో జలాశయాల్లో నీటి మట్టం అమాంతం పెరుగుతోంది. ఆలయం ముందు, పరిసరాల్లో వరద నీటితో భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. చలి వాతావరణం బాగా పెరిగింది.

## అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకు రావద్దు
### - కంట్రోల్ రూమ్ నెంబర్-0877 2236007
### - కలెక్టర్ వెంకటరమణారెడ్డి

తిరుపతిరూరల్, డిసెంబర్ 3 ప్రభాతవార్త:



అత్యవసరమైతే తప్ప ప్రజలు ఎవ్వరు బయటకు రావద్దని జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. తుఫాన్ని దృష్టిలో పెట్టుకుని సహాయం కోసం కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తుఫాన్ నేపధ్యంలో అధికారులు, సిబ్బంది సహాయక చర్యలలో నిమగ్నమై ఉన్నారని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఐ.ఎం.డి అలెర్ట్ మేరకు భారీ వర్షాలతో పాటు ఆదివారం సాయంత్రం నుండి గాలులు వీచే అవకాశం ఉందని, అధికారుల సూచనల మేరకు తప్పనిసరిగా పునరావాస కేంద్రాలకు, సురక్షిత ప్రాంతాలకు వెళ్ళాలని కోరారు. సురక్షిత, సహాయం కోసం కంట్రోల్‌రూమ్ 0877 2236007 నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

# చెరువులుగా మారిన పంటపొలాలు

### కాళంగి, గుండ్లమడుగు వాగులో నీటి ప్రవాహం -పలు గ్రామాలకు రాకపోకలు బంద్





తొట్టంబేడు మండలంలో చెరువులను తలపిస్తున్న పంటపొలాలు, కాళంగివాగును పరిశీలిస్తున్న తహశీల్దార్, కారాకొల్లు గుండ్లమడుగువాగు వద్ద ఉధృతి

తొట్టంబేడు, డిసెంబర్ 3 ప్రభాతవార్త

గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షానికి తొట్టంబేడు మండలంలోని వాగులు, వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. లోతట్టు ప్రాంతాల్లో సహా పలుదళిత, గిరిజనవాడలు నీటితో నిండిపోయాయి. ఎక్కడ చూసినా రోడ్లపై నీటిప్రవాహం కనపడుతూ పంటపొలాలు చెరువులను తలపిస్తున్నాయి. డిసెంబర్ నెల సాధారణ వర్షపాతం తొట్టంబేడు మండలంలో 176.0 ఉండగా శ్రీకాళహస్తి మండలంలో డిసెంబర్ నెల సాధారణ వర్షపాతం 174.0 మి.మీ ఉండగా వర్షపాతం నమోదు కాలేదు. అయితే శనివారం సాయంత్రం నుంచి శ్రీకాళహస్తి పట్టణంలో భారీ వర్షం కురవడంతో శ్రీకాళహస్తి పట్టణంలో శనివారం సాయంత్రం 6 గంటల నుంచి ఆదివారం ఉదయం 6గంటల వరకు 128.6 మి.మీ, తొట్టంబేడు మండలంలో 121.4మి.మీ వర్షపాతం నమోదైంది. దీంతో జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. తొట్టంబేడు మండలంలో మద్యాహ్నం 2గంటల వరకు 39.6 మి.మీ వర్షపాతం నమోదైంది. ఇక ఆదివారం ఉదయం నుంచి రాత్రి 8ః30గంటల వరకు శ్రీకాళహస్తిలో62.8మి.మీ, తొట్టంబేడు మండలంలో60.0 మి.మీ వర్షపాతం నమోదైంది. రెండు రోజుల పాటు కురిసిన వర్షాలకు గ్రామాల్లో ప్రజల జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. ఓవైపు లోతట్టు ప్రాంతాల్లో ఇండ్లు నీటిలో మునిగిపోవడంతో పాటు రోడ్లన్నీ చెరువులను తలపిస్తున్నాయి. ఇక మండలంలోని చిట్టత్తూరు పంచాయతీ కొత్తకండ్రిగ గ్రామంలో రోడ్డుపైనే నీటిప్రవాహం రావడంతో లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ఇండ్లలోకి నీరు చేరడంతో వారు బిక్కుబిక్కుమంటూ ఉన్నారు. ఇక బోనుపల్లికి వెళ్లే మార్గంలో ఉన్న ఏరు పొంగి ప్రవహించడంతో బోనుపల్లి, కంచనపల్లి, అంజూరు, శ్రీకృష్ణాపురం గ్రామాలకు రాకపోకలు స్తంభించాయి. ఎగువ ప్రాంతాల నుంచి వచ్చే నీరు కాళంగిఏరులో ఎక్కువ కావడంతో ఇక కారాకొల్లు గ్రామానికి వెళ్ళే మార్గంలోని గుండ్లమడుగు వాగు పొంగడంతో దొంగలముదూరు, కారాకొల్లు గ్రామాలకు రాకపోకలు లేవు. ఇక చిట్టత్తూరు నుంచి రామలింగాపురంకు వెళ్లే మార్గం వర్షపునీటితో కొట్టుకుపోవడంతో ఈమార్గంలో కూడా రాకపోకలు లేవు. రాత్రి వరకు నీటి ప్రవాహం ఉన్నా వాగుదాటేందుకు ఎవ్వరు ప్రయత్నించలేదు. ఇక అన్నదాతల వేసిన వరినాట్లు, మరోవైపు వరినార్లు నీట మునిగిపోయాయి.

### ఏడు గ్రామాలకు రాకపోకల బంద్




గోవర్ధన పురం బ్రిడ్జి మీద ప్రవహిస్తున్న నీరు, పెద్దపండూరు రాళ్ల వాగులో ప్రవహిస్తున్న నీరు

వరదయ్యపాళెం, డిసెంబర్ 3 ప్రభాతవార్త

మిచౌంగ్ తుపాను వాతావరణ హెచ్చరికల నేపద్యంలో జిల్లా అధికార యంత్రాగం అప్రమత్తమైంది. ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం వాయుగుండగా వలన భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈనేపధ్యంలో వరదయ్యపాళెం వరదయ్యపాళెం మండలంఒ వాగులు,వంకలు ఉదృతంగా ప్రవహిస్తున్నాయి. దీంతో ఏడు గ్రామాలకు రాకపోకలు బంద్ అయ్యాఇ.సిఎల్ఎన్ పల్లి, కళ్తతూరు, సున్నపు కాలువ, ఉదృతంగా ప్రవహిస్తుంది. పెద్ద పండూరు నుంచి తోండంపట్కుఉ పోయే మర్గంలో ఉన్న రాళ్ల కాలువ ఉదృతంగా ్రవభిస్తుంది. పెద్దపండూరు ,వెంకటేశ్వపురం కు రాకపోకల నిలిచిపోయాయి. ఇందిరానగర్ అవంతి కాలనీలో దాదాపు 30 ఇళ్లల్లోని నీరు చేరింది.

## మల్లెమడుగు డ్యాం గేట్లు ఎత్తివేత
### 8 గేట్లు ఎత్తివేసిన అధికారులు
### అప్రమత్తమైన రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు



రేణిగుంట, డిసెంబరు 3 ప్రభాతవార్త:

తిరుపతి జిల్లాలో మిచాంగ్ తుఫాను ప్రభావం జనజీవనాన్ని అతాకుతలం చేస్తుంది. ముఖ్యంగా రేణిగుంట మండలం పట్టణంలోని లో తట్టు ప్రాంతాలన్నీ జలమయమై ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇళ్ళలోకి నీళ్లు ప్రవేశించి ప్రజలు వంట చేసుకోవడానికి అవస్థలు పడుతున్నారు. మండలంలోని చెరువులు జలకళను సంతరించుకున్నాయి. ఉద్యానవన పంటలు, మరికొన్ని వాణిజ్య పంటలకు నష్టం వాటిల్లిందని రైతులు వాపోతున్నారు. రేణిగుంట నుంచి తూకివాకం వెళ్లే మార్గంలో డ్రైనేజీ వ్యవస్థ దెబ్బ తినడంతో నీరు రోడ్డుపైకి చేరుకుని వాహనాలు తిరగకుండా అంతరాయం ఏర్పడింది. స్పందించిన రేణిగుంట సర్పంచ్ నాగేషం హుటాహుటిన అక్కడ చేరుకుని జేసీబీ సాయంతో కార్మికుల ద్వారా అడ్డంకులని వర్షాన్ని సైతం లెక్కచేయకుండా తొలగించి నీటి ప్రవాహనాన్ని పునరుద్ధరించారు. జిల్లాలో అతి ప్రతిష్టాత్మకంగా భావించే మల్లెమడుగు డ్యాం ఎగువ ప్రాంతాల్లో పడుతున్న వర్షాలతో నిండుకుండలా మారింది. మల్లెమడుగు డ్యాంకు ఇన్‌ఫ్లో 3800 క్యూ సెక్కులు నీరు చేరుకుంటుంది. ఇరిగేషన్ ఈఈ మధుసూదన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఏఈఈలు విష్ణు, మురళి, రవి ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షిస్తూ డ్యాంకు చెందిన 11 గేట్లు ఎత్తి 3800 క్యూ సెకుకల నీటిని దిగువ ప్రాంతాలకు విడుదల చేశారు. డ్యాం నీటిని నిల్వను చేసే సామర్థ్యం 366 అడుగులు(0.181 టీఎంసీ) కాగా ప్రస్తుతం డ్యాంలో నీటిమట్టం 365.5 అడుగులు(0.163 టీఎంసీ) ఉన్నట్లు ఇరిగేషన్ అధికారులు తెలిపారు. అనుక్షణం డ్యాం వద్ద ఉంటూ ఇన్‌ఫ్లోను గుర్తిస్తూ డ్యాంకు ఇబ్బంది కలగకుండా నీటిని విడుదల చేస్తున్నామన్నారు. రేణిగుంట తహసీల్దార్ ఉదయ్ సంతోష్, ఎంపీడీవో విష్ణు, ఎంపీడీవో కార్యాలయ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్‌హరిబాబు, ఈవోపీఆర్‌డీ రత్నమ్మ, అర్బన్ సీఐ సుబ్బారెడ్డి, రూరల్ సీఐ సుబ్బరాయుడు, గాజులమండ్యం ఎస్ఐ ధర్మారెడ్డి, తమ సిబ్బందితో ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. మరో రెండు రోజులు వర్షాలు జిల్లాలో విస్తారంగా కురుస్తాయని ప్రజలు జాగ్రత్తగా ఉండాలని అధికారులు హెచ్చరిస్తున్నారు. కృష్ణాపురం, వెదల్లచెరువు లో తట్టు ప్రాంత ఎస్టీ కాలనీ ప్రజలను అధికారులు సురక్షిత ప్రదేశాలకు తరలిస్తున్నారు. రేణిగుంట అన్నాసంపల్లి మార్గంలో వంక బ్రిడ్జిపై నుంచి వేగంగా ప్రవహిస్తోంది. ఆ మార్గంలో ఎవరు ప్రయాణం చేయవద్దని అధికారులు హెచ్చరిస్తున్నారు. అంబేద్కర్ బహుజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అంబేద్కర్ స్టార్‌కృష్ణ రేణిగుంట, ఏర్పేడు మండలాల్లో పర్యటించి వాగుల వంకల వద్ద అప్రమత్తంగా ఉండాలని ప్రజలను హెచ్చరిస్తున్నారు.

## చింతలపాళెం ఎస్టీ కాలనీలో
## పూరిగుడిసె కూలి చిన్నారి మృతి
### -శోకసంద్రంలో కుటుంబం




ఏర్పేడు(శ్రీకాళహస్తిరూరల్), డిసెంబర్ 3 ప్రభాతవార్త

మిచెంగ్ తుఫాను ప్రభావంతో రోజువారీ కూలీలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈనేపధ్యంలో గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల దళితవాడల్లో నివాసం ఉంటున్న వారు కూలి పనులు లేక పొట్ట నింపుకోవడానికి పనులు లేక బిక్కుబిక్కుమంటూ జీవనం సాగిస్తున్నారు. ఏర్పేడు మండలం చిందేపల్లి గిరిజన కాలనీలో విషా దం చోటుచేసుకుంది. కాలనీలో నివాసం ఉంటున్న శ్రీను, కావేరిలకు ముగ్గురు పిల్లలు, వీరిలో యశ్వంత్(4) ఆదివారం ఇంటిలో ఆడుకుంటూండగా వర్షాలకు పూరిగుడిసె నానిపోవడంతో గోడ కూలిపోయింది. దీంతో గోడపక్కనే ఉన్న చిన్నారిపై మట్టిపెళ్ళలు పడడంతో గమనించిన తల్లిదండ్రులు, స్థానికులు ఆస్పత్రికి తరలించేలోపే మృతిచెందినట్లు తెలిపారు. దీంతో తల్లిదండ్రులు కన్నీటి పర్యంతం అయ్యారు. కాలనీలో సుమారు 14 కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. భారీ వర్షాలు కురుస్తాయని కాలనీ నుంచి సురక్షిత ప్రాంతాలకు తరలిరావాలని సర్పంచ్ పెంచయ్య, విఆర్ఓ రమణ, రెవెన్యూ సిబ్బంది కోరగా వారు రాకపోవడంతోనే ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. విషయాన్ని తహశీల్దార్ శివప్రసాద్‌కు వివరించారు.చిన్నారి మృతికి ప్రభుత్వం నష్టపరిహారంచాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

# తీరంలో ఎగిసిపడుతున్న అలలు
### అప్రమత్తమైన అధికార యంత్రాంగం



పట్టపు పాళెం వద్ద అల్లకల్లోలంగా సముద్రం,



ఒడ్డకు చేరిన పడవులు

కోట,డిసెంబర్ 3 ప్రభాతవార్త

మిచౌంగ్ తుపాను వాతావరణ హెచ్చరికల నేపద్యంలో జిల్లా అధికార యంత్రాగం అపప్రమత్తమైంది. ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం వాయుగుండగా బలపడటంతో పాటు ఈనెల 5 న నెల్లూరు.. మచిలీపట్నం మద్య తుపాను తీరం దాటే అవకాశం ఉందని అమరావతి కేంద్రం ఇప్పటికే ప్రకటంచింది. తీరం దాటే సమయంలో ఉమ్మడి నెల్లూరు జిల్లాలో గంటకు 90 నుంచి 105 కి, మీ వేగంతో గాలులు వీయడంతో పాటు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని వాతవరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. దీంతో అధికారులు పాటు తహీసీల్దార్లు అప్రమత్తమైయ్యారు.కోట మండలం లోని తీర ప్రాంతాల గ్రామాలను ఆదివారం తహిశీల్దార్ ఎ.పద్మావతి,ఎంపిడివో మారెళ్ల భవాని ఇతర శాఖల అధికారులు పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు సచివాలయ సిబ్బంది సమయత్తం చేశారు. తీర ప్రాంతంలో చలిగాలుల తీవ్రత పెరిగింది. తుపాను దాటికి సముద్ర తీరంలో అలలు ఎగిసి పడుతున్నాయి. మత్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్లకుండా పడవలను ఒడ్డుకు చేర్చుకున్నారు.బియ్యం కందిపప్పు, ఆయా ప్రాంతాల్లోని చౌకదరల దుకాణాల వద్ద సిద్ధం చేశారు.అంటు వ్యాదుల ప్రబల కుండా వైద్య ఆరోగ్య శాఖ సిబ్బందిని అప్రమత్తం చేశారు. ఎలాంటి ప్రాణ,ఆస్తి నష్టం వాటిల్లకుండా విద్యుత్తు శాఖ చర్యలు చేపట్టంది.విద్యానగర్‌లో రోడ్లు జలమయంగా కావడంతో పెట్రోల్ బంకు సమీపంలో వర్షపు నీటి ప్రవాహంని సర్పంచ్ దేవారెడ్డి మాధవి, వైకాపా నాయకుడు జోరు వర్షంలో జెసిబితో కాలువను త్వవించి నీటి ప్రవాహన్ని మళ్లించారు.

## మరో రెండు రోజులు
## మిచాంగ్ తుఫాను ప్రభావం
### - జిల్లాలో నేడు, రేపు భారీ వర్షాలు

చిత్తూరు, డిసెంబర్ 3 ప్రభాతవార్త:

నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన మిగ్‌జాం తుఫాను ప్రభావం జిల్లాపై మరో రెండు రోజులు కొనసాగనుంది. మిచాంగ్ తుఫాను ప్రభావంతో జిల్లా వ్యాప్తంగా ఇప్పటికే పలు చోట్ల వర్షాలు కురుస్తున్నాయి. ఈ వాయుగుండం తీవ్ర తుఫానుగా మారి మంగళవారం మధ్యాహ్నంలోపు గంటలకు 90 నుండి 110 కిమీ గాలుల వేగంతో నెల్లూరు, మచలీపట్నం మధ్య దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీరాన్ని దాటే అవకాశం వుంది. ప్రస్తుతం ఈ వాయుగుండం పుదుచ్చేరికి తూర్పు ఆగ్నేయంగా 290 కిమీ దూరం, నెల్లూరుకు ఆగ్నేయంగా 420 కిమీ దూరం, బాపట్ల, మచిలీపట్నంకు ఆగ్నేయంగా 530 కిమీ దూరంలో కేంద్రీకృతమైవుంది. ఇది వాయువ్య దిశగా ప్రయాణం సాగించి మరింత బలపడి సోమవారం ఉదయం నాటికి దక్షిణ ఆంధ్రప్రదేశ్, ఉత్తర తమిళనాడు తీరాలకు అనుకొని వున్న పశ్చిమ మధ్య బంగాళాఖాతం చేరుకొనే అవకాశం వుంది. ఆపై ఇది దాదాపు దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీరానికి సమాంతరంగా, దగ్గరగా కదులుతూ మంగళవారం మధ్యాహంలోపు తీవ్ర తుఫానుగా మారి గరిష్టంగా గంటలకు 110 కిమీ గాలుల వేగంతో నెల్లూరు, మచిలీపట్నం మధ్య ఆంధ్రప్రదేశ్ తీరంను దాటనుంది.

#### పలు మండలాల్లో వర్షాలు

మిగ్‌జాం తుఫాను ప్రభావంతో జిల్లాలోని పలు మండలాల్లో ఓ మోస్తరు వర్షాలు కురిశాయి. నగరిలో అత్యధికంగా 52 మిమీ, విజయపురం 40మిమీ, వెదురుకుప్పం 39, కార్వేటినగరం 33, ఎస్ఆర్‌పురం 31, నింద్ర 27, చిత్తూరు 26, పాలసముద్రం 26, పెనుమూరు 23, యాదమరి 22, జిడినెల్లూరు 17, గుడిపాల 14, ఐరాల 11, తవణంపల్లి మండలంలో 10 మిమీ వర్షపాతం నమోదు అయ్యింది.

### మిచౌంగ్ తుపాను ప్రభావంతో
# పల్లెలు జలమయం



తడ పల్లపు ప్రాంతాలను పరిశీలిస్తున్న అధికారులు

తడ, డిసెంబర్ 3 ప్రభాతవార్త

మిచౌంగ్ తుపాను ప్రభావంతో తడ మండలంలోని పలు లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. ఆదివారం కుండపోతగా వర్షం కురవడంతో మండల పరిధిలోని ముఖ్యంగా తీరప్రాంత పల్లెల్లో వరద భయం పట్టుకుంది. ఒకవైపు ఈదురుగాలులు, మరోవైపు వరద ముంచుకొస్తుండటంతో ప్రజలు భయపడుతున్నారు. తుపాను కారణంగా అందరు అధికారులు అందుబాటులో ఉండాలని ఇప్పటికే జిల్లా ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు అందాయి. తిరుపతి జిల్లాకలెక్టర్ వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో ఆయా డివిజన్ అధికారులు, మండల అధికారులతో కలిసి పల్లెల్లో పర్యటిస్తున్నారు. తడలో కూడా పలు లోతట్టు గ్రామాలను, ఎస్టీ కాలనీలను ఆదివారం సాయంత్రం అధికారులు చుట్టివచ్చారు. అవసరమైన చోట్ల పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తహశీల్దార్ జయజయ రావు తెలిపారు. తహశీల్దార్‌తో పాటు తుపాను ప్రత్యేక అధికారి, జిల్లా కోఆపరేటివ్ ఆఫీసర్ శ్రీనివాసులురెడ్డి, ఎంపిడిఓ అమోస్‌బాబు, నీటిపారుదల శాఖ ఏఈ రమేష్, హౌసింగ్ ఏఈ సత్యనారాయణ తదితరులు పాముల కాలువ చెక్‌డ్యాం, తడకండ్రిగ ఎస్టీ కాలనీ తుపాను పునరావాస కేంద్రాలను పరిశీలించారు. తుపాన్‌ను ఎదుర్కొనేందుకు వివిధ శాఖల అధికారులతో ఎప్పటికప్పుడు సమావేశమవుతున్నారు. ఆదివారం రాత్రి వర్షం తగ్గకపోతే వరద తప్పదని భయాందోళన పల్లె ప్రజల్లో కనిపిస్తోంది.

## గొడ్డేరు వాగు ఉధృతికి రోడ్డు ధ్వంసం
### స్తంభించిన రాకపోకలు



వెంకటగిరి, డిసెంబర్ 3, ప్రభాతవార్త

తుఫాను కారణంగా వెంకటగిరి మండలంలోని రోడ్లు వరద ప్రవాహానికి కోతకు గురయ్యాయి. గుడ్డేరు వాగు ఉధృతికిపాలెం కోట వద్ద రోడ్డు కొట్టుకుపోవడంతో వాహనాలు రాకపోకలు స్తంభించాయి. ఎడతెరపి లేకుండా వర్షాలు పడుతున్నాడంతో కైవల్యానది, గొడ్డేరు వాగు పొంగి ప్రవహించాయి. విస్తారంగా వర్షాలు పడడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. చెరువుల్లో వర్షానికి నీరు చేరాయి. వెంకటగిరి మండలం పాలెం కోట గ్రామం వద్ద గొడ్డేరు వాగు ఉధృతికి రోడ్డు కోతకు గురి కావడంతో రాష్ట్ర కమ్యూనిటి బోర్డ్ డెవలప్మెంట్ చైర్మన్ నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి అధికారులతో కలిసి పరిశీలించారు. పాలెం కోట గ్రామం వద్ద గొడ్డేరు వాగు ఉధృతికి రోడ్డు కోత గురి కావడంతో వెంటనే జెసిబి పెట్టించి పనులను చేయించారు. కోత గురైన రోడ్డును వెంటనే మరమ్మత్తులు చేయించారు. కోత గురైన రోడ్డును వెంటనే మరమ్మత్తులు చేయించారు. నియోజకవర్గంలో ఎక్కడైనా రోడ్డు కోత గురైతే యుద్ధ ప్రాతిపదిన మనమందరం చేయించాలని ఆదేశించారు. తుఫాను సహాయక చర్యలను చేపట్టాలని సూచించారు. ఆయన వెంట ఎంపిడిఓ విజయలక్ష్మి, సిఐ సంగమేశ్వర రావు, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస రెడ్డి, జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు సురేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## నేటి గ్రీవెన్స్‌డే రద్దు

చిత్తూరు, డిసెంబర్ 3 ప్రభాతవార్త:

ప్రజా సమస్యలను పరిష్కరించడానికి కలెక్టర్ సగిలి షన్మోహన్ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో ప్రతి సోమవారం నిర్వహించే గ్రీవెన్స్‌డే కార్యక్రమంను ఈ వారం రద్దు చేసినట్లు కలెక్టర్ సగిలి షన్మోహన్ ఓ ప్రకటనలో తెలిపారు. మిచాంగ్ తుఫాను ప్రభావంతో జిల్లా వ్యాప్తంగా వర్షాలు నమోదు అవుతుండటంతో ప్రజలుఎవ్వరుసమస్యలపైఅర్జీలుతీసుకొనిఈ వారం కలెక్టరేట్‌కు రావద్దని కలెక్టర్ ఓ ప్రకటనలో తెలిపారు.

## లోతట్టు ప్రాంతాల్లో మరింత అప్రమత్తం

- మున్సిపల్ కమీషనర్ డాక్టర్ జె.అరుణ

చిత్తూరు, డిసెంబర్ 3 ప్రభాతవార్త:



మిచాంగ్ తుఫాను ప్రభావంతో చిత్తూరు నగర పరిసరాల్లో భారీ వర్షాలు నమోదు కానుండటంతో నగర పరిధిలోని లోతట్టు, నీవా నది పరివాహక ప్రాంతాల్లోని ప్రజలు అప్రమత్తంగా వుండాలని మున్సిపల్ కమీషనర్ డాక్టర్ జె.అరుణ కోరారు. కమీషనర్ డాక్టర్ జె.అరుణ ఆదివారం నగర పరిధిలోని పలు లోతట్టు ప్రాంతాలు, సమస్యాత్మకమైన ప్రాంతాల్లో పర్యటించి క్షేత్ర స్థాయి పరిస్థితులను సమీక్షించి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. నీవానది పరివాహక ప్రాంతాలైన ఇరువారం, వీరభద్రకాలనీ, ముత్యాలమ్మ గుడి, రిక్షా కాలనీలతో పాటు వర్షపు నీటి ప్రవాహాలు అధికంగా వుండే ఇందిరానగర్, బాబా కాలనీ, శంకరయ్యగుంట, కుమార్‌నగర్ కాలనీ తదితర ప్రాంతాల్లో పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనిస్తూ తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను కమీషనర్ ఆదేశించారు. వర్షాలతో డ్రైనేజీలు బ్లాక్ అయ్యే అవకాశం వుండటంతో ఎంఎస్‌ఆర్ సర్కిల్, పత్తి జంక్షన్, కట్టమంచి మార్కెట్ యార్డ్, కొంగారెడ్డిపల్లి, ఓటికె రోడ్ తదితర ప్రాంతాల్లో ఎప్పటికప్పుడు వ్యర్థాలను తొలగించి వర్షపు నీరు నిల్వ లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంహెచ్‌ఓ డాక్టర్ లోకేష్, డిఇ రమణ, శానిటరీ ఇన్స్‌పెక్టర్లు చిన్నయ్య, నరసింహ, లోకనాథంలు, వార్డు కార్యదర్శులు పాల్గొన్నారు

## అర్హులైన వారు ఓటర్లుగా నమోదు

- బిఎల్‌ఓలకు మున్సిపల్ కమీషనర్ ఆదేశం

చిత్తూరు, డిసెంబర్ 3 ప్రభాతవార్త:

చిత్తూరు నగరంలోని పోలింగ్ కేంద్రాల పరిధిలో 18, 19 సంవత్సరాల యువతను కొత్త ఓటర్లుగా చేర్పించాలని మున్సిపల్ కమీషనర్ డాక్టర్ జె.అరుణ బిఎల్‌ఓలను ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల పరిధిలో జరుగుతున్న ప్రత్యేక ఓటర్ల నమోదు కార్యక్రమంను ఆదివారం కమీషనర్ డాక్టర్ జె.అరుణ తనిఖీ చేశారు. ఇరువారం పరిధిలో రెండు పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన కమీషనర్ అక్కడ జరుగుతున్న స్పెషల్ సమ్మరీ రివిజన్-2024 కార్యక్రమంను పరిశీలించి కొత్త ఓటర్ల నమోదుకు దరఖాస్తులు ఎన్ని అందాయి! సవరణలు, తొలగింపుల కోసం ఎన్ని దరఖాస్తులు వచ్చాయి! వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించారా! దరఖాస్తులను సరైన దస్త్రాలతో సమర్పించారా! అనే విషయాలను కమీషనర్ బిఎల్‌ఓలను ప్రశ్నించారు.సూపర్‌వైజరీ అధికారి, ఎంహెచ్‌ఓ డాక్టర్ లోకేష్ పాల్గొన్నారు.

## తెలంగాణలో కాంగ్రెస్ విజయంపై సంబరాలు

చిత్తూరు, డిసెంబర్ 3 ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడంపై రేవంత్ మిత్రమండలి ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి చిత్తూరు పిసిఆర్ జంక్షన్ వద్ద సంబరాలు జరుపుకొన్నారు. రేవంత్‌రెడ్డి మిత్రమండలి ఎపి రాష్ట్ర అధ్యక్షుడు దొరస్వామి ఆధ్వర్యంలో పిసిఆర్ జంక్షన్‌లో భారీ కటౌట్ ఏర్పాటు చేసి పెద్ద ఎత్తున బాణసంచా పేల్చి మిత్రుల మధ్య కేక్‌ను కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అహర్నిశలు శ్రమించి అక్కడి ప్రజల మనసులను దోచుకొని కాంగ్రెస్‌ను గెలిపించారన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను పూర్తి స్థాయిలో అమలు చేస్తోందని ఆశాభావంను ఆయన వ్యక్తం చేశారు.

### రాష్ట్రం బాగుపడాలంటే చంద్రబాబు రావాల్సిందే - మాజీ మంత్రి అమరనాథ్‌రెడ్డి

పెద్దపంజాణి, డిసెంబర్ 3 ప్రభాతవార్త

రాష్ట్రం మరలా బాగు పడాలంటే చంద్రబాబు సిఎం కావాల్సిన అవసరం ఉందని మాజీ మంత్రి అమర్‌నాథ్‌రెడ్డి పేర్కొన్నారు.ఆదివారం మండలంలోని కోగిలేరు పంచాయతీ బసవరాజు కం డ్రిగ, కోగిలేరు, పోట్టగానపల్లి, చీకలదిన్నేపల్లి, రాయలపేట పంచాయతీ గుడుపల్లి, దాసినంపల్లి, బాలేపల్లి, శెట్టివారిపల్లి, బాటిండ్లు, కొలత్తూరు పంచాయతీ గుత్తివారిపల్లిలో ఆయన ఇంటింటికి తెలుగుదేశం, బాబుష్యూరిటీ,భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాలు చేపట్టారు. ఈసందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి వైకాపా ప్రభుత్వ వైఫల్యాలను వివరించారు. గత తెలుగుదేశం పాలనలో ప్రజలకు అమలు చేసిన పథకాలు, లబ్ది గురించి వివరించారు. అధికారంలో వస్తే అమలు చేసే సూపర్ సిక్స్, మహాశక్తి పథకాల గురించి వివరించారు. ఈసందర్భంగా గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

## కేంద్రం పథకాలపై వికసిత్ భారత్ సంకల్పయాత్ర

కుప్పంరూరల్, డిసెంబర్ 3 ప్రభాతవార్త




కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు మండలంలోని పైపాళ్యంలో విరసిత్ భారత్ సంకల్ప యాత్ర నిర్వహించారు. ఈసందర్భంగా ప్రచార వాహనం ద్వారా కేంద్రంలో ప్రధాని నరేంద్రమోడీ అమలు చేస్తున్న ప్రధాని జీవనజ్యోతి, ఆవాస్ యోజన, అటల్ పెన్షన్, గరీబ్ కళ్యాణ్ రథ్ యోజన, ప్రధాని భీమా యోజన, కిసాన్ సమ్మాన్ యోజన తదితర పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమాల్లో కుప్పం అసెంబ్లీ కన్వీనర్ శివశంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి తులసినాథ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మోదీపై విశ్వాసంతోనే మూడు రాష్ట్రాల్లో ఘనవిజయం

కుప్పం, డిసెంబర్ 3 ప్రభాతవార్త

ప్రధాని నరేంద్రమోడీపై విశ్వాసంతోనే ఉత్తరాదిలోని మూడు రాష్ట్రాల్లో భారతీయ జనతా పార్టీకి ప్రజలు ఘనవిజయం అందించారని కుప్పం బిజెపి అసెంబ్లీ కన్వీనర్ శివశంకర్ పేర్కొన్నారు. మధ్యప్రదేశ్, రాజస్థాన్, చత్తీస్ ఘడ్ రాష్ట్రాల్లో భాజపాకు ప్రజలు పట్టం కట్టారన్నారు. అలాగే తెలంగాణా రాష్ట్రంలో గతంలో కంటే మెరుగ్గా స్థానాలు సాధించిందన్నారు. దేశ ప్రజలు ప్రధాని మోడీ పట్ల విశ్వాసం చూపుతున్నారని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో సైతం బిజెపి ఎన్నికల నాటికి పుంజుకుంటుందని పేర్కొన్నారు.

## కొనసాగిన ఓటర్ల జాబితా పరిశీలన

కుప్పం, డిసెంబర్ 3 ప్రభాతవార్త




ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు నియోజకవర్గంలోని పోలింగ్ కేంద్రాల్లో ఆదివారం సైతం ఓటర్ల జాబితా పరిశీలన కార్యక్రమం నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం దాకా బూత్ లెవెల్ అధికారులు తమ పోలింగ్ బూత్‌ల పరిధిలో ఓటర్ల జాబితాను అందుబాటులో ఉంచారు. దీంతో ఆయా పార్టీల నేతలు బూత్‌ల వద్దకు చేరుకుని ఓటర్ల జాబితాలు పరిశీలించారు. అలాగే నూతన ఓటర్ల నమోదు కోసం ఫారం 6పత్రాలను బిఎల్‌ఓలకు అందజేశారు. కాగా కుప్పం మండలం నడిమూరు, చెక్కునత్తం, పైపాళ్యం తదితర పంచాయతీల్లో ఓట్ల జాబితాను తెదేపా ఇన్‌చార్జ్ పిఎస్ మునిరత్నం పరిశీలించారు. అర్హులైన వారి ఓట్లు జాబితాలో ఉండేలా చూడాలని బూత్ లెవెల్ అధికారులను ఆయన కోరారు.

## నేటి పోలీస్ స్పందన రద్దు

చిత్తూరు, డిసెంబర్ 3 ప్రభాతవార్త:

ప్రజా సమస్యలను పరిష్కరించడానికి ప్రతి సోమవారం పాత జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ రిశాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించే స్పందన కార్యక్రమంను ఈ వారం రద్దు చేశారు. జిల్లాపై తుఫాను ప్రభావం అధికంగా వుండి భారీ వర్షాలు కురిసే అవకాశం వుండటంతో స్పందన కార్యక్రమంను రద్దు చేసినట్లు ఎస్పీ రిశాంత్‌రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు ప్రజలు ఎవ్వరు సమస్యలపై అర్జీలు తీసుకొని జిల్లా కేంద్రంకు రావద్దని ఆయన కోరారు.

## దేవస్థానం పనుల్లో నాణ్యత పాటించాలి : నాగరాజరెడ్డి

బోయకొండ(చౌడేపల్లి), డిసెంబర్ 3 ప్రభాతవార్త



దేవస్థానం చెంత జరుగుతున్న పనుల్లో నాణ్యత పాటించాలని బోయకొండ ఆలయ ఛేర్మన్ నాగరాజరెడ్డి అన్నారు. ఆదివారం అమ్మవారి దర్శనానంతరం కొండకింద జరుగుతున్న భవన నిర్మాణ పనులు పరిశీలించారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో వైకాపా కార్యదర్శి పెద్దిరెడ్డి ఆదేశానుసారం బోయకొండ ఆలయం అభివృద్ధి దిశలో పయనిస్తోందనీ, అధిక సంఖ్యలో తరలివచ్చే యాత్రీకులకు సకల సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. అనంతరం దేవస్థాన పరిధిలో జరుగుతున్న పనులను ఇఓ చంద్రమౌళితో సమీక్షించారు. ఎమ్మెల్సీచే రూ. 25వేలు విరాళం : కర్ణాటకరాష్ట్రం బెంగళూరు ఎమ్మెల్సీ రామోజీగౌడ అమ్మవారి ఆలయంలో జరుగుతున్న ఉచిత అన్నదాన కార్యక్రమానికి రూ. 25వేలు విరాళంగా అందించారు. ధర్మకర్తల మండలి సభ్యులు రాజేష్, భారతిసూరి, ఆలయ అధికార, అర్చక, సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణా విజయంతో కుప్పంలో కాంగ్రెస్ నేతల సంబరాలు

కుప్పం, డిసెంబర్ 3 ప్రభాతవార్త



తెలంగాణా అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడం పట్ల కుప్పంలో కాంగ్రెస్ పార్టీ నేతలు పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నారు. స్థానిక బస్టాండులో టపాకాయలు కాల్చి స్వీట్లు పంచారు. ఈసందర్భంగా కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ యువనేతలు రాహుల్ గా ంధీ, ప్రియాంక గాంధీల ప్రచారంతో పాటు తెలంగాణాలో ప్రజలు మార్పు కోరుకున్నారన్నారు. తెలంగాణా ఇచ్చిన పదేళ్ల అనంతరం కాంగ్రెస్‌కు భారీ విజయంను తెలంగాణా ప్రజలు కట్టబెట్టారన్నారు. కార్యక్రమంలో సీనియర్ నేతలు పళని, సుందరమూర్తి, రామచంద్ర, నాగరాజాచారి, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కేశవరాజు, ఓబిసి అధ్యక్షుడు మురుగేష్, నిజాం, వేణు, గోవిందు, తిమ్మప్ప, వెంకటేష్, ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

# గూడూరు డివిజన్

గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాలు

## తీర ప్రాంత వాసులు అప్రమత్తంగా ఉండాలి

జిల్లా జాయింట్ కలెక్టర్ డీకే బాలాజీ

చిల్లకూరు, డిసెంబర్ 3, ప్రభాతవార్త

తీర ప్రాంత వాసులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా జాయింట్ కలెక్టర్ డికె బాలాజీ అన్నారు. ఆదివారం చిల్లకూరు మండలం తిప్పగుంటపాలెం గ్రామం వద్ద ఉప్పుటేరు వాగును పరిశీలించారు. రానున్న రెండు రోజుల్లో తుఫాన్ ప్రభావంతో భారీ వర్షాలు కురుస్తాయని అత్యవసరాల కోసం రెండు బోట్లను కూడా ఏర్పాటు చేయాలన్నారు. ముందస్తు జాగ్రత్తగా ప్రతి గ్రామంలో అధికారులను ఏర్పాటు చేయడం జరిగింది. మండలంలో గ్రామాలను తనికీ నిర్వహించి రేషన్ పంపిణీని పరిశీలించి తుఫాను దృష్టా ఎక్కడ కూడా రేషన్ పంపిణీ ఆపడానికి లేదని, అందరు తహసీల్దార్లు రేషన్ పంపిణీ సకాలంలో పూర్తి చేయుటకు చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు. తుఫాను దృష్టా అందరు అధికారులు అందుబాటులో ఉండి ఎటువంటి ప్రాణ నష్టం జరగకుండా చూడాలని ఆదేశించారు. వాగులు, చెరువులు పొంగి ప్రవహిస్తుంటే వెంటనే ఎన్డీఆర్ఎఫ్ బృందాలును అందుబాటులో ఉంచాలన్నారు. తగు రక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మెడికల్ డిపార్ట్మెంట్ వాళ్ళు గర్భినులను, దీర్ఘకాళిక రోగులను పరిశీలించి తగు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసారు. త్రాగు నీరు సరఫరా, విద్యుత్ సరఫరాకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అదే విధంగా తీర ప్రాంత గ్రామాలైన గుమ్మలదెబ్బ, తమ్మిన పట్నం, తీగపాల్యెం పోసిన వారిపాలెం, రావుల వారిపాలెం తదితర గ్రామాల్లో ప్రజలకు అప్రమత్తంగా చేయాలని అధికారులకు తెలియజేసారు. తీర ప్రాంత గ్రామాల్లో ముప్పుకి గురికాకుండానే ప్రజలను సురక్ష ప్రాంతాలకు తరలించేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. అదే రెండు రోజులు నుండి ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షానికి రహదారులన్నీ పూర్తిగా గుంటల మయంగా ఏర్పడ్డాయి. దీంతో రాకపోకలు కూడా ప్రయాణికులకు కొంత మేర ఇబ్బందికరమైన వాతావరణం ఏర్పడింది. వీరి వెంట ఆర్డీవో కిరణ్ కుమార్, స్పెషలాఫీసర్ యు. చిన్నయ్య, ఎంపిడిఓ డాక్టర్ వివి సూర్య సాయి, తహశీల్దార్ కె. శ్రీనివాసులు, గూడూరు రూరల్ సిఐ దశరథ రామారావు, ఎస్ఐ ఎం. అంజి రెడ్డి, గ్రామ సర్పంచి ఎలాంటి సుకన్య, వీఆర్‌వో గాయత్రి పంచాయితీ కార్యదర్శి వెంకటరమణమ్మ, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యానగర్‌లో రోడ్లు జలయమం

కోట,డిసెంబర్ 3 ప్రభాతవార్త



మిచౌంగ్ తుపాన్ కారణంగా కోట మండలంలోని విద్యాగన్ ,గూడలి పంచాయతీలోని ప్రకాశం కాలనీ, గూడలి స్వర్ణముఖి వంతెన వద్ద నీళ్ల రోడ్లు పైనే నిలిచిపోవడంతో ద్విచక్రవాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. విద్యానగర్‌లో అయితే విద్యుత్ సబ్ ఎగువ భాగం వరద ప్రవాహం పాత స్టేట్ బ్యాంక్ మలుపు నుంచి వీధుల్లోకి ప్రవహించి ఇళ్లల్లోకి నీళ్ల చేరడంతో ఆప్రాంత ప్రజలు ఇబ్బందులు పడ్డారు. విద్యానగర్‌లో శాశ్వతమైన డ్రైనేజీ సిస్టిమ్ లేకపోవడంతో వర్షం వచ్చినపుడుల్లా వర్షపు ప్రవాహం ఇళ్లల్లోకి చేరుతోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదే క్రమంలో ప్రకాశం కాలనీ ప్రజలు కూడా ఏంతో ఇబ్బంది పడుతున్నారు.ఇకనైనా అధికారులు, ప్రజాప్రతినిధులు జోక్యం చేసుకుని వరద నీటి ప్రవాహం ఇళ్లల్లోకి రాకుండా చూడాలని ఆప్రాంత ప్రజలు కోరుతున్నారు.

## ప్రజలు ఇళ్లల్లో నుంచి బయటకు రావద్దు

తహిశీల్దార్ పద్మావతి

కోట,డిసెంబర్ 3 ప్రభాతవార్త

మిచౌంగ్ తుపాన్ నేపథ్యంలో మండలంలోని ప్రజలు ఎవరో బయటకు రావద్దని మండల తహిశీల్దార్ ఎ.పద్మావతి కోరారు. ఆదివారం స్థానిక తహిశీల్దార్ కార్యలయంలో ఆమె అన్ని శాఖల అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తీర ప్రాంత గ్రామాలల్లో ఆదివారమే నిత్యవసర సరుకులును పంపిణి చేయడం జరిగిందన్నారు.మిచౌంగ్ తుఫాన్ ను ఎదుర్కొనేందుకు మండల స్థాయి అధికార యంత్రాగం పూర్తిగా సన్నద్ధంగా ఉందన్నారు. సచివాలయం, ,విఆర్‌ఓలు గ్రామాల్లోనే పర్యేవేక్షిస్తున్నారని తెలిపారు.పది రోజుల్లో ప్రసవం కానున్న గర్భిణులును ముందుగానే గుర్తించి ఆసుపత్రులకు తరలించారని సూచించారు. చెరువుల్లోని నీళ్ల చేరితే తేగకుండా ఉండేందకు నీటి పారుదలశాఖ అధికారులు ఏర్పాట్లు చేసుకోవాలన్నారు.ప్రమాదకరంగా నీరు ప్రవహించే కల్వర్టుల వద్ద వాహనాలను నియంత్రించేదుకు పోలీసులు రక్షణ చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. కోటలో కంట్రోల్ పాయిట్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం మండల నోడల్ ఆఫీసర్‌ను సైక్లోన్ ఆపీసర్లును నియమించదన్నారు. రవి కుమార్,కోదండరామరెడ్డిలను నియమించదన్నారు.ఈ సమీక్షలో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కోటలో బిజెపి సంబరాలు

కోట, డిసెంబర్ 3 ప్రభాతవార్త

రాజస్తాన్, చత్తీస్‌గడ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో బిజెపి విజయం సాధించడం, తెలంగాణలో గతం కంటే ఎక్కువ స్థానాలు రావడంతో కోటలో మండల బిజెపి అధ్యక్షుడు డాక్టర్ సారంగం రమేష్‌బాదు సారథ్యంలో పెద్దఎత్తున బాణా సంచా కాల్చారు. తెలంగాణలో కెసిఆర్ నియంతృత్వ పాలన, కుటుంబ పాలనకు వ్యతిరేకంగా ప్రజలు తీర్పు ఇచ్చారని చెప్పారు. ఆయన ముఖ్యమంత్రి అయ్యాక సెక్రటేరియట్‌కు రాకపోవడం, ఫామ్ హౌస్‌కే పరిమితం కావడం, పాలనను నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు.

## తల్లిపై తనయుడు దాడి

కోట, డిసెంబర్ 3 ప్రభాతవార్త

కోట మండలం కేశవరం పంచాయతీ సిద్దమ్మకండ్రిగ గ్రామానికి చెందిన ఈశ్వరమ్మపై ఆమె కుమారుడు శీనయ్య దాడి చేసినట్లు ఆదివారం పోలీసుస్టేషన్‌లో ఫిరానయదు అందింది. ఈశ్వరమ్మపై దౌర్జన్యాన్ని అడ్డుకునేందుకు వెళ్లిన పెంచలయ్యపై కూడా శీనయ్య దాడి చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. పోలీసులు విచారిస్తున్నారు.


## అంధకారంలో పల్లెలు

దొరవారిసత్రం, డిసెంబర్ 3 ప్రభాతవార్త

తుపాను ప్రభావంతో గ్రామాల్లో ఉన్న విద్యుత్ తీగలపై చెట్లు విరిగిపడటంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. ఆదివారం దొరవారిసత్రం మండలం పులికాట్ తీరప్రాంతాలైన వేలుకాడు, కారికాడు, మీజూరు, తొగరాముడి, శ్రీధనమల్లి, కల్లూరు తదితర ప్రాంతాల్లో విద్యుత్ తీగలు తెగి అంధకారం అలముకుంది. ఓ వైపు నల్లగా మబ్బులు కమ్ముకొని ఈదురుగాలులతో వర్షం కురుస్తుండగా, మరో వైపు చీకట్లో పల్లెప్రజలు ఉన్నారు. విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ సరఫరా పునరుద్ధరించడానికి వర్షంలోనూ పనులు చేస్తున్నారు.

## గూడూరులో కాంగ్రెస్ పార్టీ నేతలు సంబరాలు

గూడూరు, డిసెంబర్ 3, ప్రభాతవార్త




తెలంగాణ రాష్ట్రంలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడంతో గూడూరు పట్టణంలోని గడియారం స్తంభం వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తిరుపతి జిల్లా పార్టీ అధ్యక్షుడు పంటా శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ భారీ విజయాన్ని అందుకున్న సందర్భంలో ఈ సంబరాలను నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చిల్లకూరు మండల అధ్యక్షుడు వేమయ్య, బండి భాస్కర్ రెడ్డి, దర్శి నాగభూషణం, తాజుద్దీన్, గోపి, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలి

గూడూరు పురపాలక కమిషనర్ వెంకటేశ్వర్లు


గూడూరు, డిసెంబర్ 3, ప్రభాతవార్త



గూడూరు పట్టణంలోని షాదీమంజిల్‌లో రెడ్ సంస్థ ఆధ్వర్యంలో దివ్యాంగుల దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన పురపాలక కమిషనర్ వెంకటేశ్వర్లు, ఎస్ఎల్ఎన్ స్వామి , తదితరుల చేతులమీదుగా వివిధ పోటీల్లో గెలుపొందిన దివ్యాంగులకు బహుమతులు అందజేసారు. క్రీడల్లో ప్రతిభ కనపరిచిన క్రీడాకారులను అతిథులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పురపాలక కమిషనర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దివ్యాంగులకు వికలత్వం ఉందని అధైర్య పడకుండా ముందుకు వెళ్తున్నారన్నారు. సంస్థ ఏర్పాటు చేసి దివ్యాంగులకు చేయూత అందించడం అభినందనీయమని తెలిపారు. రెడ్ సంస్థ తరపున ఏ అవసరమొచ్చినా తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దాతలు అద్దంకి లక్ష్మి, త్రివిక్రమ్, సుధీర్, రెడ్ సంస్థ సభ్యులు రాజేష్, శ్రీధర్, సుధీర్, రామలింగం, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## సైక్లోన్ అధికారుల పరిశీలన

వాకాడు, డిసెంబర్ 3, ప్రభాతవార్త



మండల పరిధిలోని తూపిలి సముద్రం తీరంను, గంగన్నపాలెం స్వర్ణముఖి నదిలో ఉన్న బ్రిడ్జి, వాకాడు బ్యారేజీని జిల్లా జాయింట్ కలెక్టర్ బాలాజీ, ఆర్డీవో కిరన్ కుమార్, తహశీల్దార్ ఎస్పి నరసింహారావు, ఎంపిడిఓ గోపినాథ్‌లు పరిశీలించారు. ఆదివారం మిచౌంగ్ వాయుగుండం తుఫాన్‌గా బలపడడంతో అప్రమత్తమై ప్రజలకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలని జాయింట్ కలెక్టర్ బాలాజీ తెలిపారు. వరద పోటు ఎక్కువైనప్పుడు బ్యారేజీ నందు గేట్లు ఎత్తిన విషయమై ఆ శాఖ అధికారులతో చర్చించారు. లోతట్టు ప్రాంతాల్లో ప్రజలను సురక్షంగా ఉండే విధంగా సంబంధించిన అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. రేషన్ నిత్యవసర సరుకులు అందుబాటు ఉండాలన్నారు. తీర ప్రాంత గ్రామాలలో ప్రజలకు మౌలిక వసతులు కల్పించే విధంగా ఆ ప్రాంత అధికార సిబ్బందితో పూర్తి సమాచారంతో మండల స్థాయి అధికారులు ఉండాలన్నారు. తుఫాను ముంచుకొస్తున్న సందర్భంగా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. అధికారులు సిబ్బంది తదితరులు ఉన్నారు.

## కోట బిడ్డ తెలంగాణ గడ్డపై విజయం

### కోటలో సంబరాలు

కోట,డిసెంబర్ 3 ప్రభాతవార్త

దివంగత మహనేత నల్లపరెడ్డి గోపాల్ రెడ్డి మనమడు ఉమ్మడి నెల్లూరు జిల్లా సెంట్రల్ బ్యాంక్ మాజీ వైస్ ఛైర్మెన్ నల్లపరెడ్డి జగన్‌మోహన్ రెడ్డి మేనల్లుడు అనిరుధ్ రెడ్డి తెలంగాణ లోని జడచర్ల నియోజవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించడంతో ఆదివారం కోట, విద్యానగర్‌ల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున్న బాణ సంచా కాల్చిరు.ఈ సందర్భంగా కోటలో దివంగతనేత మాజీ రెవిన్యూశాఖ మంత్రి నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, విగ్రహానికి, నల్లపరెడ్డి గోపాల్ రెడ్డి విగ్రహాలకు పూలమాలు వేశారు.

## ఈదులగుంట కాలనీలో వరదనీరు మళ్ళింపు

-కొత్తకండ్రిగను చుట్టుముట్టిన వరదనీరు

తొట్టంబేడు, డిసెంబర్ 3 ప్రభాతవార్త



మండల కేంద్రానికి సమీపంలోని ఈదులగుంట కాలనీలో వరదరు రావడంత స్పందించిన తహశీల్దార్ సుధీర్‌రెడ్డి, విఆర్‌ఓ మునికుమారి, సిబ్బందితో అక్కడకు చేరుకుని కాలనీలో చేరుకున్న వరదనీటిని జెసిబిల సాయంతో మళ్ళించారు. దీంతో ఇక్కడ ఉన్న వారిని పక్కన ఉన్న చుట్టుపక్కల వారి ఇండ్లలో ఉండమని తహశీల్దార్ ప్రజలను కోరారు.కాగా చిట్టత్తూరు పంచాయతీ కొత్తకండ్రిగ గ్రామానికి వరదనీరు చుట్టుముట్టింది. ఎగువ ప్రాంతాల నుంచి వచ్చే వరదనీరు ఎక్కువవడంతో నదిలా తయారైంది. గ్రామంలోరోడ్లన్నీ చెరువులను తలపించారు. ఇక గ్రామంలోని ఇండ్లలోకి వరదనీరుచేరడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇక రోడ్లు గుంతలమయంగా మారింది. గుంతల్లో నీరు చేరడంతో రోడ్లులో ప్రయాణిస్తున్న వారికి గుంతలు కనిపించకుండాపోవడంతో పడిపోవడం కనిపించింది. ఇక కొండల్లోనీ నీటి ప్రవాహం కూడా పంటపొలాల నుంచి నీరు చేరడంతో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇక చిట్టత్తూరు వద్ద ఉన్న వాగునీటి ప్రవాహం, కారాకొల్లు వద్ద గుండ్లమడుగువాగు నిండడంతో రాకపోకలు స్తంభించాయి. గాలిలేకపోవడంతో విద్యుత్‌సరఫరాకు మాత్రం ఎలాంటి ఇబ్బంది లేదు. ఎప్పటికప్పుడు పరిస్థితిని తహశీల్దార్ పర్యవేక్షిస్తున్నారు. కార్యాలయంలో కంట్రోల్‌రూం ఏర్పాటుచేసి ప్రత్యేక సిబ్బందిని నియమించారు.

## బసవయ్యపాళెం చెరువు సప్లైఛానల్ పూడికతీత

.తొట్టంబేడు, డిసెంబర్ 3 ప్రభాతవార్త



మండలంలోని బసవయ్యపాళెం చెరువు సప్లై ఛానల్‌లో వర్షపునీటితో నిండిపోవడంతోపాటు మరోవైపు పిచ్చిమొక్కలు మొలచిపోయి ఉండడంతో గమనించిన శ్రీకాళహస్తి ఇరిగేషన్ ఎఈఈ రాఘవేంద్ర వెంటనే అక్కడకు చేరుకుని సప్లైచానల్‌ను జెసిబిల సాయంతో పూడికతీయించి నీటిని వెళ్ళేందుకు ఏర్పాట్లు చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే వర్షంతో చెరువుల్లో నీరుచేరుతోందన్నారు. ఇక తెలుగుగంగ కాలువ పరీవాహక ప్రాంతాల్లో 35చెరువులు ఉన్నాయి. వీటిని నీటి ప్రవాహం లేదు. వర్షంతో సుమారు 50శాతంకు పైగా నిండినట్లు తెలిపారు. కాగా కెవిబిపురం మండలంలోని కాళంగి రిజర్వాయర్‌లో 6గేట్లు నుంచి సుమారు 3వేల క్యూసెక్కులనీటిని విడుదల చేసినట్లు ఇరిగేషన్ ఇఇ మదనగోపాల్ తెలిపారు.

## మూడు రాష్ట్రాల్లో బిజెపి విజయంపై సంబరాలు

శ్రీకాళహస్తి, డిసెంబర్ 3 ప్రభాతవార్త



మధ్యప్రదేశ్, రాజస్థాన్, చత్తీస్‌గడ్ రాష్ట్రాలలో భారతీయ జనతాపార్టీ విజయ దుంధుబి మోగించిన నేపధ్యంలో పట్టణ పార్టీ అధ్యక్షులు గరికపాటిరమేష్ ఆధ్వర్యంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి మరియు నియోజకవర్గ కన్వీనర్ కోలా.ఆనంద్‌కుమార్ ముఖ్యతిధిగా విచ్చేశారు. ఈసందర్భంగా బిజెపి శ్రేణులతోకలసి స్థానిక బేరివారి మండపం వద్ద బాణాసంచా కాల్చి స్వీట్లు పంపిణీచేసి సంబరాలు చేసుకున్నారు. ఈసందర్భంగా కోలా.ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నేతృత్వంలో సుపరిపాలన, కేంద్రంలో హోంశాఖ మంత్రి అమిత్‌షాలు చాకచక్యంతో దేశాన్ని విశ్వగురువుగా నిలుపుతునన సందర్భంలో దేశ ప్రజలు మూడు రాష్ట్రాల్లో అపూర్వమైన విజయాన్ని భారతీయ జనతాపార్టీకి రాబోవు సార్వత్రిక ఎన్నికల సెమీ ఫైనల్స్‌గా బహుమతిగా అందజేశారన్నారు. అదేవిధంగా తెలంగాణా రాష్ట్రంలో మునుపటి ఎన్నికలకంటే మెరుగైన ఫలితాలు వచ్చినప్పటికీ ఆశించిన ఫలితాలు రాలేదని అదేవిధంగా కాంగ్రెస్‌పార్టీ అమలు చేయలేని హామీలు ఇచ్చి కర్నాటక రాష్ట్రంలాగా తెలంగాణాలో కూడా విజయాన్ని చేరువగా వచ్చిందన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కొండేటిగోపాల్,నాయకులు కృష్ణయ్య, ఎస్వీరమణ, వాసుయాదవ్, పుణ్యండిల్లీకుమార్, కన్నావెంకటేశ్వర్లు, కిరణ్మని, ప్రతాప్, సుబ్బయ్య, ఉస్మాన్, చందురాయల్, కుమార్, గిరిధర్, సాయి, అబ్దుల్లా, నాని బీమవరం సాయి తదితరులు పాల్గొన్నారు.

## పెరుగుతున్న స్వర్ణముఖినది నీటి ప్రవాహం

శ్రీకాళహస్తి, డిసెంబర్ 13 ప్రభాతవార్త



గత ఐదు రోజులుగా కురుస్తున్న వర్షాలకు స్వర్ణముఖినదిలో నీటి ప్రవాహం పెరుగుతోంది. దీంతో ఎగువ ప్రాంతాల నుంచి వచ్చే వరదనీటితో పాటు పట్టణంలో కురిసే వర్షానికి నీటి ప్రవాహం ఎక్కువైంది. దీంతో స్వర్ణముఖి కరకట్టపై వేసిన రోడ్డు కోసుకుపోయి నదిలోకి వెళ్ళిపోతోంది. దీంతో ఈమార్గంలో మట్టి కోసుకుపోవడంతో ప్రమాదకరంగా మారింది. ఓవైపు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల వద్దరోడ్డు కుంగిపోవడంతో పోలీసులు, అధికారులు కుంగిన రోడ్డుచుట్టు కర్రలతో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు.

## దివ్యాంగులపై సానుభూతి కాదు సహాయం చేయాలి

దివ్యాంగుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మురళి గౌడ్

వెంకటగిరి, డిసెంబర్ 3, ప్రభాతవార్త



దివ్యాంగులపై సానుభూతి కాదని సహాయం చేయాలని ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మురళి గౌడ్ తెలిపారు. రాష్ట్ర పిడబ్ల్యూడి ఫెడరేషన్ ఆధ్వర్యంలో స్థానిక రాణి పేటలో బాలసదన్ లో దివ్యాంగులు ఘనంగా 63వ దివ్యాంగుల దినోత్సవం నిర్వహించారు. జిల్లా ఉపాధ్యక్షులు జడపల్లి మురళిగౌడ్ మాట్లాడుతూ దివ్యాంగులకు సానుభూతి వద్దు చేయూత ముద్దు అని తెలిపారు. దివ్యాంగుల ఈ సమాజంలో ఒక భాగమేనని దివ్యాంగులకు ఉన్న హక్కులను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నదని, దివ్యాంగులకు ఉన్న 4 శాతం రిజర్వేషన్ సక్రమంగా అమలు పరచాలని కోరారు. ప్రభుత్వ, ప్రైవేటు, ఉపాధి రంగాల్లో వివిధిగా అవకాశాలు కల్పించాలని తెలిపారు. అవసరమైన పరికరాలను గుర్తించి వెంటనే ప్రభుత్వం ఇవ్వాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. అనంతరం దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని దివ్యాంగులకు వీల్ చైర్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి తదువరి బాలసదన్ చిన్నారులకు స్వీట్స్ విద్య సామాగ్రిని బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాధవ్, మురళి, రమేష్, యూసఫ్ బాషా, గిరిబాబు, రాజా జయలక్ష్మి, వీరభద్రుడు, మోహన్, హరి తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగాలు ఉపాధి కల్పన వైసిపి ప్రభుత్వం విఫలం

ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లెనిన్ బాబు

వెంకటగిరి, డిసెంబర్ 3, ప్రభాతవార్త



ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులు భర్తీ కోసం రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మెగా డీఎస్సీ ద్వారా 25 వేల ఉపాధ్యా పోస్టులు భర్తీ చేయాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లెనిన్ బాబు డిమాండ్ చేశారు. ఆర్ఆర్ఎం స్కూల్ నందు అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ వెంకటగిరి తాలూకా జనరల్ బాడీ సమావేశం అజయ్ అధ్యక్షతన జరిగింది. ఆయన మాట్లాడుతూ ఆరు సంవత్సరాల నుంచి డీఎస్సీ నోటిఫికేషన్ రాకపోవడం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన ఫలితాలు రావడం లేదని ప్రభుత్వ వెంటనే డిఎస్సి నోటిఫికేషన్ విడుదల చేసి ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి చర్యలు తీసుకోవాలని కోరారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వ రాష్ట్ర విభజన హామీల అమలు చేయకపోవడం ద్వారా రాష్ట్రంలో ఒక నూతన పరిశ్రమ కూడా రాలేదని ఇతర రాష్ట్రాలకు వలసలు వెళుతున్నారని తెలిపారు. ఉపాధి ఉద్యోగాలు లేక ఆంధ్రప్రదేశ్‌లో నిరుద్యోగ సమస్య పరిష్కారం కోసం ఒక ప్రణాళిక రూపొందించాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగులకు నెలకు 2 వేల నిరుద్యోగ భృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఏరియా కార్యదర్శి బాలకృష్ణ, ఏఐవైఎఫ్ ఏరియా కార్యదర్శి జయకృష్ణ, అధ్యక్షులు సాయి, సిపిఐ పట్టణ కార్యదర్శి శివనారాయ్య, సాయి కుమార్, గుణశేఖర్, అజయ్ కుమార్, శివారెడ్డి, జీవన్, సాయి చందు, సిద్దు, కార్తీక్, తేజ తదితరులు పాల్గొన్నారు.

### మాకు రేషన్ ఇప్పించి

## మా ఆకలి బాధ తీర్చండి

పోటుపాలెంలో మూడు నెలల నుంచి ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రేషన్ కట్

గూడూరు, డిసెంబర్ 3, ప్రభాతవార్త

గూడూరు మండలంలోని పోటుపాలెం గ్రామంలో గత 3 నెలలుగా గ్రామానికి సంబంధించి రేషన్ బియ్యం సరిగ్గా ఇవ్వడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పోటుపాలెం గ్రామంలో మొత్తం జనాభా 250 కి పైగా ఉన్నారు. వారిలో ఎస్సీ 50, ఎస్టీ 52, బిసి 140 మంది ఉన్నారు. ఒక నెల బీసీలకు ఇస్తే మరో నెల ఎస్సీ వాళ్ళకి, మరో నెల ఎస్టీ వాళ్లకు ఇస్తూ వస్తున్నారని అక్కడున్న ప్రజలు వాపోతున్నారు. అంతే కాకుండా గిరిజనులు బతికేది ప్రభుత్వం ఇచ్చే రేషన్ బియ్యం మీదే ఆ రేషన్ బియ్యం సరైన సమయానికి ఇవ్వకపోతే వస్తుంటే నెల అంతా ఒక పూట తిని గంజి తాగి బతికే వాళ్లం అది కూడా లేకుండా రోజు పస్తులు ఉండాల్సిన పరిస్థితి వస్తుందని అన్నారు. మూడు నెలలుగా 130 బియ్యం బస్తాలు రావాల్సి ఉంటే 80 బస్తాలు రావడం లేదని మూడు నెలలుగా కాలం గడిపేస్తూ వస్తున్నారు. ఇంకా మిగిలిన బియ్యం బస్తాలు మూడు నెలలుగా కాలం గడిపేస్తూ వస్తున్నారు. ఇప్పటికైనా దానికి సంబంధించిన అధికారులు స్పందించి మాకు ఒక పూట అన్నం తినడానికి సహకరించండి మేము బతికేది ఆ రేషన్ బియ్యం మీదే మా రేషన్ బియ్యం మాకు ఇప్పించి మా ఆకలి బాధ తీర్చండని కోరుతున్నారు. గూడూరు ఎంఆర్ఓని వివరణ కోరగా ఆమె చెప్పిన సమాధానం తొందర్లోనే వాళ్లకు పరిష్కారం చూపిస్తానని తెలిపారు.

## కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పధకాల పట్ల అవగాహన

వికసిత భారత్ సంకల్ప యాత్ర లక్ష్యం..!

ఈఓపిఆర్‌డి శశిరేఖ

చంద్రగిరి, డిశంబర్ 3 ప్రభాతవార్త:



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పధకాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించడమే వికసిత భారత్ సంకల్ప యాత్ర లక్ష్యమని ఈఓపిఆర్‌డి శశిరేఖ అన్నారు. ఆదివారం శానంబట్ల పంచాయతీలో వికసిత సంకల్ప యాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పధకాలను వివరించారు. అనంతరం బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వెంకటముని మాట్లాడుతూ ప్రదాని నరే ంద్రమోడీ నాయకత్వంలోని భారత ప్రభుత్వం కరోనా కష్ట కాలం నుండి దేశ వ్యాప్తంగా వరుసగా ఏటా పేదలకు ఉచితంగా బియ్యం పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నశ్రీన్‌బేగం, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీచింతాలమ్మ అమ్మవారి కొలుపులో పాల్గోన్న మాజీ ఎమ్మెల్యే

సత్యవేడు, డిశంబరు 3, ప్రభాతవార్త :



కేవిబిపురం మండలంలోని బ్రహ్మణపల్లిలో ఆదివారం మాజీ ఎమ్మెల్యే హేమలత, తెదేపా సత్యవేడు ఇన్‌ఛార్జ్ హెలెన్ శ్రీచింతాలమ్మ అమ్మవారి కొలుపులో పాల్గొన్నారు. స్థానిక తెదేపా నాయకులతో కలిసి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు క్షేమంగా వర్థిల్లాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో నాయకులు మునస్వామి యాదవ్, సురేష్ నాయుడు, లోకయ్య, సర్పంచ్ దొరబాబు, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## విశ్వం సైనిక్ ఉచిత మోడల్ టెస్టుకు విశేష స్పందన

తిరుపతి (క్రీడా), డిసెంబర్ 3, ప్రభాతవార్త



స్థానిక వరదరాజనగర్‌లోని విశ్వం టాలెంట్ స్కూల్ నందు ఆదివారం నిర్వహించిన సైనిక్ స్కూల్ ఎంట్రెన్స్ మోడల్ టెస్టుకు వివిధ ప్రాంతాల నుంచి 467 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారని విశ్వం విద్యాసంస్థలు అధినేత డాక్టర్ ఎన్. విశ్వనాథరెడ్డి తెలియజేసారు. జాతీయ స్థాయిలో 21 జనవరి 2024న జరుగు ప్రవేశ పరీక్షకు అనుగుణంగా ఈ ఉచిత నమూనా పరీక్షను నిర్వహించడం జరిగిందన్నారు. ఈ నమూనా పరీక్ష రాయడం వలన రేపు రాయబోయే ప్రవేశ పరీక్ష సులభంగా రయడమే గాక, ఆత్మస్థైర్యాని పెంపందించి, మంచి ర్యాంకు సాధించేందుకు ఉపయోగపడుతుందని, 2023 సైనిక్ ఫలితాల్లో రాష్ట్ర స్థాయి ప్రథమ ర్యాంకులో పాటు 57 మంది విశ్వం విద్యా సంస్థల విద్యార్థులు సీట్లు సాధించారని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో విశ్వం విద్యాసంస్థల అకడమిక్ డైరెక్టర్ ఎన్. విశ్వచందన్ రెడ్డి, కరస్పాండెంట్ తులసి విశ్వనాథ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యుత్ వైర్లు తెగి గేద మృతి

వరదయ్యపాలెం, డిసెంబర్ 3, ప్రభాతవార్త



వరదయ్యపాళెం మండలంలోని మించౌన్ తుపాన్ కారణంగా పెద్దపాండూరు చెందిన షెక్.బబు కు చెందిన గేదలపై విద్యుత్ తీగలు తెగి పడటంతో గేదే మృత్యవాత పడింది. ఆగేది ఆధారంగా కుటుంభాన్ని పోషంచుకొంటున్నాని బాధితుడు బాబు ఆవేదన వ్యకం చేశారు.విద్యుత్ శాఖ అధికారులు నిర్లక్ష్య కారణంగానే తన గేది చనిపోయిందని ఆయన ఆరోపించారు. గతంలో కూడా అనేక గేదులు చనిపోవడం జరిగిందన్నారు. గేది మృతి పై ఉన్నతాధికారులు దృష్టికి తీసుకొని పోవడం జరిగిందని పరిహారం ఇప్తిమని అధికారులు చెప్పారు.

## ఇళ్లుల్లో నుంచి బయటకు రావద్దు.. సిఐ శివకుమార్

వరదయ్యపాలెం, డిసెంబర్ 3, ప్రభాతవార్త



మిచౌంగ్ తుపాన్ నేపధ్యంలో భారీ వర్షాలు కురుస్తున్నాయిని ప్రజలు ఎవరూ ఇళ్లల్లోనుంచి బయటకు రావద్దని సిఐ శివకుమార్ కోరారు. మండలంలోని ప్రజలు ఆదివారం ఆయన మండలంలోని పలు ప్రాంతాల్లో ప్రవహిస్తున్న వాగులు,వంకలును పరిశీలించారు. వాగులు దాటే సహసం చేయుద్దుని ఆయన యువకులను కోరారు.

## లోతట్టు ప్రాంతాలు పరిశీలన

వరదయ్యపాలెం, డిసెంబర్ 3, ప్రభాతవార్త



వరదయ్యపాళెంలోని కరుస్తున్న భారీ వర్షాల తో పలు ప్రాంతాలు జలమయంగా మారాయి. ఈ నేపధ్యంలో సర్పంచ్ సిందూ,సొసైటి చైర్మెన్,హరిబాబు రెడ్డిలు మత్తరమిట్ట, చిల్లమత్తూరు, చెరువులను పరిశీలించారు. ఆయా ప్రాంతా ప్రజలుకు ఏ సహయం కావలన్న తాను వద్దకువస్తే సహయం అందిస్తానానన్ని ఆయన చెప్పారు. భారీ వర్షాల నేపధ్యంలో అందరూ జాగ్రత్తగా ఉండాలని ఆయన సూచించారు.

## తెలంగాణలో కాంగ్రెస్ విజయంపై హర్షం

వడమాలపేట, డిసెంబరు 3 ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడంతో వడమాలపేట మండలంలోని ఆ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ సంబరాలు జరుపుకున్నారు. ఆదివారం సాయంత్రం అంబేడ్కర్ విగ్రహం వద్దకు చేరి నినాదాలు చేశారు. టపాకాయలు పేలుస్తూ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుధాకర్, నాయకులు హరిహర రావ్ ,పురుషోత్తంరెడ్డి, తిలక్‌రెడ్డి, జగదీష్, చంద్ర, శంకర్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

## తుఫాను సహాయక చర్యల్లో నిమగ్నమవ్వండి - ఎమ్మెల్యే పిలుపు

పిచ్చాటూరు, డిసెంబరు 3 ప్రభాతవార్త:

తుఫాను సహాయక చర్యల్లో అధికారులు వైసీపీ పార్టీ శ్రేణులు నిమగ్నం అవ్వాలని ఎమ్మెల్యే ఆదివమూలం పిలుపునిచ్చారు. ఆదివారం సాయంత్రం దివ్యాంగుల దినోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే పిచ్చాటూరు పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ తుఫాను కారణంగాభారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అరణియార్ నీటిమట్టం గణనీయంగా పెరుగుతుందని, ఈ ఏడాది సైతం పూర్తిస్థాయిలో నిండే అవకాశం ఉందన్నారు. ప్రాజెక్టు నుంచి అధిక నీటిని విడుదల చేసే సమయంలో ఇరిగేషన్ శాఖ నిబంధనల మేరకు గేట్ల వద్ద సైరన్ మోగించి, నది పరివాహక ప్రాంత ప్రజలకు సమాచారం చేరవేసి గేట్లు తెరవాలన్నారు. తద్వారా అరుణానదిని దాటే ప్రజలు, పశువులను వరద నుంచి కాపాడవచ్చన్నారు. లో తట్టు ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. గ్రామాల్లో ఎక్కడైనా అత్యవసర పరిస్థితులు తలెత్తితే వెంటనే మండల కేంద్రంలోని కమాండ్ కంట్రోల్ రూంకు, తహసీల్దార్, ఎంపీడీవోలకు సమాచారం చేరవేస్తే తక్షణం స్పందించి చర్యలు చేపడతారన్నారు. స్థానికంగా ఉన్న ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు అండగా ఉంటూ అధికారులకు అన్ని విధాలుగా సహకరించాలని ఆదిమూలం విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## రాతి ముఖ మండపానికి భూమి పూజ

తిరుపతి టౌన్,డిసెంబర్ 3, ప్రభాతవార్త



స్దానిక వెంకటేశ్వస్వామి ఆలయానికి అనుబందంగా నూతన రాతి ముఖ మండపానికి ఆలయ వ్యవస్దాపక ధర్మకర్త డా.హరిప్రసాద్ భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ 24 రాతి స్తంబాలతో నిర్మిస్తున్న మండపాన్ని వచ్చే ఎకాదశనాటికి పూర్తి చేస్తామన్నారు. విక్రుతమాలలో శిదిలావ్య వస్దకు చేరుకున్న వెంకటేశ్వస్వామి ఆలయాన్ని జీరోణద్దరణ చేసే అవకాశం ఆ భగవంతుడు తనకు కల్పించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పసుపులేటి వెంకటప్రసాద్, శివప్రసాద్, వెంకటప్రసాద్, యుంగధర్,మునికృష్ణయ్య, సర్పంచ్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజా తీర్పును గౌరవిస్తాం

బిఆర్ఎస్ నాయకులు కృష్ణ ప్రసాద్

తిరుపతి టౌన్ ,డిసెంబర్ 3 ,ప్రభాతవార్త



తెలంగాణంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జయకేతం ఎగరవేయడం అభినందనీయమని జనసేన నాయకులు ఆర్కాటకృష్ణ ప్రసాద్ చెప్పారు. ఆయన ఆదివారం మాట్లాడుతూ రాజకీయాల్లో గెలుపుఓటములు సహజమని పేర్కొన్నారు. బారాసను తెలంగాణ ప్రజలు రెండు సార్లు ఆధరించారని చెప్పారు.ప్రజా తీర్పును గౌరవిస్తామన్నారు. అసెంబ్లీలో నిర్మాణత్మకంగా ప్రతిపక్షంగా వ్యవహరిస్తామన్నారు, నూతనంగా విజయం సాధించిన శాసన సభ్యులకు ఆయన దన్యవాదలు తెలిపారు.

# తిరుపతి డివిజన్

## తుఫాన్ ప్రభావిత ప్రాంతాలలో పర్యటించిన తుడ చైర్మెన్ మెహిత్‌రెడ్డి

-మిచాంగ్ తుఫాన్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచన

తిరుపతిరూరల్, డిసెంబర్03 ప్రభాతవార్త:



తుఫాన్ నేపథ్యంలో అధికారులు నిరంతరం అప్రమత్తతో పాటు ప్రజలకు అందుబాటులో ఉండి, ఏలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చూడాలని తుడ చైర్మెన్ చెవిరెడ్డి మెహిత్‌రెడ్డి ఆదేశించారు. ఆదివారం తిరుపతిరూరల్ ప్రాంతాలలో తిరుపతి ఆర్డీఓ పర్యటించి, స్వర్ణముఖీ పరివాహక ముంపు ప్రాంతాలలో పర్యటించి, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తిరుచానూరు, యోగిమల్లవరం, కుంట్రపాకం, తనపల్లి తదితర ప్రాంతాలలో తుడ చైర్మెన్ పర్యటించారు. తిరుచానూరు, యోగిమల్లవరం, కుంట్రపాకం గ్రామ పంచాయతీలలోని కొన్ని ప్రాంతాలతో పాటు మల్లంగుంట పంచాయతీలోని కొన్ని కాలనీలలో వర్షపు నీరు స్తంభించినట్లు స్థానికులు తెలిపారు. నీట మునిగిన ప్రాంతాలలో తుడ చైర్మెన్ పర్యటించి, పునరావాస కేంద్రాలకు వెళ్ళాలని సూచించారు. ఆయా గ్రామ పంచాయతీలలోని అధికారులు ఎల్లవేళల ప్రజలకు అందుబాటులో ఉండి సహాయక చర్యలు చేపట్టాలని సూచించారు. త్రాగునీటి సరఫరాలో ఇబ్బందులు తలెత్తరాదని, విద్యుత్ అంతరాయం తలెత్తకుండా చూడాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తిరుపతిరూరల్ ఉప మండలాధ్యక్షరాలు యశోధ, కుంట్రపాకం గ్రామ సర్పంచ్ శుభపద్మనాభరెడ్డి, వైకాపా నాయకులు కరిమల్ల వల్లీ తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితాలో అవకతవకలపై టిడిపి ఫిర్యాదు

నారాయణవనం, డిసెంబర్ 3 ప్రభాతవార్త :



నారాయణవనం మండలంలో ఓటర్ల జాబితాలో జరిగిన అవకతవకలను సరి చేయాలని తహశీల్దారు ప్రమీల, విఆర్ఓ, బిఎల్ఓలకు టిడిపి మండల అధ్యక్షులు ఎన్ భాస్కరన్, మండల టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ పి గిరిబాబులు శని,ఆదివారం ఫిర్యాదు చేశారు. ఓటరుగా ఆరోగ్యకరంగా వున్నటు వంటి వారినే జాబితాలో చేర్చాలని కోరారు. అలాగే రెండు చోట్ల ఓటు కలిగిన వారి పేర్లను కూడా తొలగి ంచాలన్నారు. వయస్సు తక్కువగా వున్న వారి ఓటును కూడా తొలగించాలన్నారు. దొంగ ఓట్లు వుంటే పద్దతిగా తొలగించాలని కోరారు. పార్టీలకు అతీతంగా అధికారులు పని చేయాలన్నారు. అభ్యంతరం వున్న ఓటరుకు సమాచారం అందించి తొలగించాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎన్ కందస్వామినాయుడు, అచ్చుకట్ల హరి, సి బాబు, కీళగరం మాజీ సర్పంచ్ పద్మనాభం తదితరులు పాల్గొన్నారు.

## దుముకుతున్న కైలాసనాధకోన జలపాతం

నారాయణవనం, డిసెంబర్ 3 ప్రభాతవార్త :



బంగాళాఖాతంలో ఏర్పడిన మిచెన్ తుఫాన్‌తో శుక్రవారం నుంచి ఎడతెరపి లేకుండా కురిసిన వర్షంతో కైలాసనాధకోన జలపాతం సుమారు 20 అడుగుల ముందుకు వచ్చి దుముకుతున్నది. ప్రస్తుతం కురుస్తున్న వర్షంతో జలపాతం ఉద్రుతంగా ప్రవహించడంతో పర్యాటకులు జలపాతంలో స్నాన ం చేయడానికి పోటీ పడుతున్నారు. నడింకోన, శింగరికోనలోను జలపాతం ఉద్రుతంగా ప్రవహిస్తున్నది.

## కైలాసకోన జలపాతం నుంచి పడుతున్న రాళ్లు

-పర్యాటకులకు అనుమతి నిలిపివేత : కోన చైర్మన్

నారాయణవనం, డిసెంబర్ 3 ప్రభాతవార్త :

మిచెన్ తుఫాన్ ప్రభావంతో గత మూడు రోజులుగా ఎడతెరప లేకుండా కురుస్తున్న భారీ వర్షంతో మండలంలోని అరణ్యంకండ్రిగ పంచాయతీ కైలాసకోన జలపాతం నుంచి రాళ్లు పడుతున్నట్లు కోన చైర్మన్ ఇ సుబ్రమణ్యంయాదవ్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. సోమవారం నుంచి జలపాతంలో స్నానం చేయడానికి అనుమతి నిలిపివేస్తున్నట్టు చెప్పారు. కావున పోలీసుల సహకారంతో సోమవారం నుంచి జలపాతంలోకి భక్తులను, పర్యాటకులను ఎట్టి పరిస్థితిలోను అనుమతించమన్నారు. భక్తులు, పర్యాటకులు సహకరించాలని కోరారు. జలపాత ఉధృతి తగ్గిన తర్వాత అనుమతి ఇస్తామన్నారు.

## పుత్తూరులో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

పుత్తూరురూరల్, డిసెంబరు 3 ప్రభాతవార్త:



ప్రపంచ వికలాంగుల దినోత్సవం పుత్తూరు భవిత కేంద్రంలో ఎంపీడీవో, ఎంఈవో ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి విజయపురం మండల ఎంపీడీవో టి.చంద్రమౌళి పాల్గొని మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులనుద్దేశించి పిల్లలను మనస్సులో మనోధైర్యాన్ని నింపాలని కోరారు. ప్రతి రోజు భవిత కేంద్రానికిపిల్లలను తీసుకుని వచ్చి వారిలో ఉన్న సామర్థ్యాన్ని పెంచాలని కోరారు. ప్రతి రోజు ఫిజియోథెరపి పిల్లలు చేసుకునే విధంగా అవకాశం కల్పిస్తామని ఎంపీడీవో తెలియజేశారు. అనంతరం ఎస్ఎస్ఏ ద్వారా అందించిన ట్యాబ్‌లను పిల్లలకు అందజేశారు. అలాగే 30 మంది విద్యార్థులకు విజయపురం ఎంపీడీవో చంద్రమౌళి మామ సి.సిద్ధయ్య(సీఆర్ఎంటీ ఎంఈవో ఆఫీస్) ప్లేట్లు అందజేశారు. కార్యక్రమంలో ఎంఈవోలు తిరుమలరాజు, బాలసుబ్రహ్మణ్యం, మెయిన్ స్కూలు ప్రధానోపాధ్యాయులు మురళీకృష్ణ, సీఆర్పీ సిద్ధయ్య, ఐఈఆర్‌టీలు సూర్యకుమారి, ఆనంద్, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## తెలంగాణలో కాంగ్రెస్ గెలుపు

రేణిగుంట, డిసెంబరు 3 ప్రభాతవార్త:



తెలంగా అసెంబ్లీ ఎన్నికల్లో జాతీయ కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడంతో రేణిగుంట మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పట్టణంలో ఆదివారం సంబరాలు చేసుకున్నారు. సోనియాగాంధీ, ప్రియాంక గాంధీ, రాహుల్ గాంధీ నాయకత్వం వర్ధిల్లాలి, తెలంగాణ కాబోయే సీఎం రేవంత్‌రెడ్డి జిందాబాద్ అంటూ బాణసంచా కాల్చి మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వి.ఆర్.రావణన్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## వాగులు వంకల ప్రవాహాన్ని పరిశీలనలో తహశీల్దార్ శిరీషా

చంద్రగిరి, డిశంబర్ 3 ప్రభాతవార్త:



ముంచుకొస్తున్న మిచాంగ్ తుఫాన్ కారణంగా ప్రమాదాలు తలెత్తే అవకాశం గల వాగులు, వంకలను ఆదివారం తహశీల్దార్ శిరీషా పరిశీలించారు. మిచాంగ్ తుఫాన్ ప్రభావాన్ని పసిగట్టిన జిల్లా కలెక్టర్ వెంకటమణారెడ్డి ముందస్తు జాగ్రత్తలలో భాగంగా సోమవారం విద్యా సంస్థలకు సెలవు ప్రకటించారు. ఈ నేపధ్యంలో తహశీల్దార్ శిరీషా, ఎస్ఐ హిమబింధు, విఆర్ఓ వెంకటేశులతో కలసి వాగులు, వంకల ప్రవాహనాన్ని పరిశీలించారు. గతంలో భారీ వర్షాలకు పొంగిపొర్లిన వంకలు, స్వర్ణముఖీ నది పరివాహక ప్రదేశాలను పరిశీలించిన ఆమె ఎప్పటికప్పుడు వరద తీవ్రతను కనిపెట్టుకుని అధికారులను ఆదేశించారు. ప్రజలను అప్రమత్తం చేస్తూ ముంపు ప్రాంతాలలో ప్రజలకు సహాయక చర్యలు అందించడంలో సిద్ధంగా వుండాలన్నారు. కోతలకు గురైన వాగులు, వంకలను ఇసుక బస్తాలతో కట్టడి చేయాలని ఆదేశించారు.

## తిరుగులేని నరేంద్రమోడీ నాయత్వం

మూడు రాష్ట్రాల్లో బిజెపి ఘన విజయం

జిల్లా కార్యదర్శి కె.వెంకటముని

చంద్రగిరి, డిశంబర్ 3 ప్రభాతవార్త:



భారతదేశంలో ప్రదాని నరేంద్రమోడీ నాయకత్వం తిరుగులేనిదని మరోమారు రుజువైయ్యిందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి కె.వెంకటముని కొనియాడారు. మధ్యప్రదేశ్, రాజస్థాన్, చత్తీస్‌ఘడ్ మూడు రాష్ట్రాలలో బిజెపి ఘనవిజయం సాధించడంలో నరేంద్రమోడీ, జెపి నడ్డా, అమిత్‌షా పరితీరు అద్భుత ఫలితాలను తీసుకొచ్చిందని హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణలో సైతం గతంలో వచ్చిన సీట్లకు మించి పెరిగిన సీట్లు, ఓట్లు పెరగడం శుభపరిణామన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికలకు ఈ విజయం మరింత ఆత్మస్థైర్యాన్ని పెంచుతుందన్నారు. మరోమారు జాతీయ ఎన్నికలలో బిజెపి విజయాన్ని ఏ పార్టీ అడ్డుకోజాలదని తల్చిచెప్పారు. బిజెపిని ఆధరించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

## జోరు వానలు..పొంగి పొర్లుతున్న వాగులు



సిరనంబుదూరులో నీటమునిగిన జగనన్న కాలనీ

సత్యవేడు, డిసెంబర్ 3 ప్రభాతవార్త : మండలంలో మించెన్ తుఫాను ప్రభావం కనపడుతోంది. నిర్విరామంగా కురుస్తున్న వర్షాలకు వాగులు పొంగిపొర్లుతున్నాయి. ఆదివారం సత్యవేడు మండలంలో 35.2 శాతం వర్షపాతం నమోదు అయినట్లు తహసిల్దార్ షేక్ జరీనా తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశానుసారం ప్రజలు అప్రమత్తంగా ఉండేలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. అత్యవసర పరిస్థితుల్లో తప్పా ఎవరి బయట రావద్దని ఆమె ప్రజలను కోరారు. ఈ వర్షాలకు ఎలాంటి పంటనష్టం జరగలేదని వ్యవసాయ శాఖ అధికారి తెలిపారు. వర్షాలు తగ్గుముఖం పట్టే వరకు రైతులు పలు జాగ్రత్తలు పాటించాలని ఆయన కోరారు.



గడ్డెరువాగు

**- నీటమునిగిన జగన్న కాలనీ..!!**

మండలంలోని సిరనంబుదూరులో జగనన్న కాలనీ ఎడతెగని వర్షాలకు నీట మునిగింది. ఇక్కడ దాదాపు పూర్తిస్థాయిలో ఇళ్ళ నిర్మాణాలు జరగక పోవడం, ఇప్పుడిప్పుడే నిర్మాణాలు జరుగుతున్న ఇళ్ళు, అసంపూర్తిగా మిగిలిన ఇళ్ళతో జన నివాసం అంతగా లేకపోవడంతో అధికారులు ఊపిరిపీల్చుకున్నారు. సత్యవేడు మేజర్ పంచాయతీలోని రోడ్లు బురదమయంగా మారాయి. వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రోడ్లు మరింత దుస్థితికి చేరుకున్నాయని ప్రజలు గగ్గోలు పెడుతున్నాయి. కోమటికుంటలో వర్షపునీరు చేరి వీధుల వెంబడి నడవలేని పరిస్థితి ఉంది. సంబంధిత అధికారులు పారిశుద్ధ్యంపై దృష్టిపెట్టి అంటువ్యాధులు ప్రబలకుండా తగు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా చూడాలి

**-సముద్ర తీర ప్రాంతాలల్లో జెసీ పర్యటన**

కోట, డిసెంబర్ 3 ప్రభాతవార్త : మిచౌంగ్ తుపాన్ నేపధ్యంలో జిల్లా జాయింట్ కలెక్టర్ డి.కె.బాలజీ ఆదివారం కోట మండలంలోని తీర ప్రాంత గ్రామాలైన పెద్దగొవిందపల్లి, కోత్తపట్నం గ్రామాలను పరిశీలించారు. అక్కడ ప్రజలకు అందుతున్న నిత్యవసర వస్తువులపై ఆరా తీశారు. తుపాను హెచ్చరికల నేపధ్యంలో ఎక్కడ నిత్యవసర వస్తువల పంపిణీ ఆగకుండా చర్యలు తీసుకొవాలని ఆయన తహిశీల్దార్లను ఆదేశించారు. తుపాన్ దృష్టి అధికారులు ప్రజలకు అదుబాటులో ఉండి ఎటువంటి ప్రాణ,ఆస్తి నస్టం జరగకుండా చూడాలన్నారు. వాగులు, వంకలు చెరువులు, పొంగి ప్రవహిస్తుంటే వెంటన తగిన రక్షణ చర్యలు తీసకోవాలన్నారు. ఆరోగ్య వైద్య సిబ్బంది, దీర్ఘకాలిక రోగులను, గర్భవతులను గుర్తించి ముందుస్తు ఏర్పాట్లు చేసుకొవాలన్నారు. విద్యుత్ సరఫరాలో ఆటం లేకుండా తగిన ముదుస్తు చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఆయన వెంట గూడూరు ఆర్డీఒ కిరణ్ కుమార్, తహిశీల్దార్, ఎ.పద్మావతి, ఎంపిడివో మార్లెవ భవాని, ఎంపిఎం రత్నయ్య ఇతర శాఖల అధికారులు ఉన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న జెసి బాలజీ

**రెండు గ్రామాల మధ్య రాకపోకల బంద్:**

మిచౌంగ్ తుపాన్ నేపధ్యంలో మండలంలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈక్రమంలో మామిడి కాలువకు నీటి ప్రవహం ఉద్దత్రుంగా రావడంతో రుద్రవరం,.. ఊనుగుంటపాలం గ్రామాల మధ్య రాకపోకలు స్తంభించి పోయాయి. దీంతో రుద్రవరం గ్రామస్థులు కోట కు రావలంటే గున్నపాడు గ్రామానికి చేరుకుని అక్కడ నుంచి రావాల్సి ఉంది. ఇక్కడ కల్వర్డు ఎత్తుగా లేనందన ప్రతి సంవత్సరం వర్షం కాలంలో ఇదే పరిస్దితి వస్తోందని ఆగ్రామ మాజీ సర్పంచ్ తన్నమాల కోటారెడ్డి చెప్పారు. అధికారులు ఇకనైనా జోక్యం చేసుకుని ఇక్కడ కల్వర్ట్ ఎత్తును పెంచాలని ఆయన కోరారు. ఊనుగుంటపాళెం గ్రామంలో వరి నాట్లు 400 ఎకరాలు పూర్తిగా వరదలో మునిగిపోయిందని తెలిపారు.

# ఎడతెరిపి లేని వర్షం : పొంగుతున్న వాగులు, వంకలు

దొరవారిసత్రం, డిసెంబర్ 3 ప్రభాతవార్త : మిచౌంగ్ తుపాను కారణంగా ఎడతెరిపి లేని వర్షం కురుస్తోంది. రెండురోజుల నుంచి తుపాను ప్రభావంతో గ్రామాల్లో ఈదురు గాలులతో కూడిన వర్షం కురుస్తోంది. గ్రామాల్లో ఉన్న చెరువులు, వాగులు, వంకలు, కాలువలు పొంగు పొర్లుతున్నాయి. ఆదివారం దొరవారిసత్రం మండల పరిధిలోని కాళంగి కాలువ పొంగడంతో ఇరువైపులా ఉన్న తనయాలి, బూదూరు, కమ్మకండ్రిగ తదితర గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. ఒక్కసారిగా వరద నీరు రావడంతో కాళంగి బ్రిడ్జిపై నీళ్లు రావడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగింది. దీనికితోడు కొత్తపల్లి, వేటగిరిపాలెం, బురదమడుగు, తనయాలి తదితర గ్రామాల్లోని లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ఇళ్లలోకి వర్షపు నీరు చేరింది. దీంతో ఇళ్లలో నుంచి వర్షపు నీటిని బయటకు పంపలేక అటు ఇళ్ల నుంచి మరో ప్రాంతాలకు వెళ్లలేక ప్రజలు నీళ్లలోనే ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు.



ఇళ్లలోకి చేరిన వర్షపు నీరు



పొంగుతున్న కాలువలు

## తల్లీ భవానీ కరుణించి కాపాడు!



బోయకొండ(చౌడేపల్లి), డిసెంబర్ 3 ప్రభాతవార్త : కోరినవారి కొంగు బంగారమా... కరుణించి కాపాడు తల్లీ...అంటూ భక్తులు అమ్మవారి ముందు మోకరిల్లారు. శక్తిక్షేత్రం బోయకొండ ఆదివారం భక్తజనసంద్రమైంది. తుఫాన్‌ను సైతం లెక్కచేయక యాత్రీకులు గంగమ్మ దర్శనానికి తరలివచ్చారు. ఉదయాన్నే అమ్మవారికి వేదపండితులు, అర్చకుల ఆధ్వర్యంలో విశేషాభిషేకం, అలంకరణగావించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు కూలైన్లన్నీ భక్తులతో నిండిపోయాయి. విశేష సంఖ్యలో వచ్చిన భక్తులకు ఆలయ ఛేర్మన్ నాగరాజరెడ్డి, ఇఓ చంద్రమౌళి, ధర్మకర్తల మండలి సభ్యులు, అధికార, సిబ్బంది సేవలందించారు.

## వైకాపా నేత సుదర్శన్‌రెడ్డి మృతికి మంత్రులు, ఎమ్మెల్యే సంతాపం



నారాయణవనం, డిసెంబర్ 3 ప్రభాతవార్త : నారాయణవనం మండలం సీనియర్ వైకాపా నాయకుడు, మాజీ ఎంపిపి, మాజీ డిసిసిబి డైరెక్టర్, ప్రస్తుత నారాయణవన ం ఎంపిపి పి దివాకర్‌రెడ్డి తండ్రి పి సుదర్శన్‌రెడ్డి(78) గత నెల 30వ తేది అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసిందే. ఆదివారం మధ్యాహ్నం డిప్యూటీ సిఎం కె నారాయణస్వామి, రాష్ట్ర భూగర్భ, గనులు, అటవీ, విద్యుత్‌శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సుదర్శన్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం అతని కుటుంబసభ్యులను పరామరి ్శంచి పార్టీ మీ కుటుంబానికి అండగా వుంటుందని భరోసా ఇచ్చారు. మంత్రులతో పాటు సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం, జడ్పీ ఫైనాన్స్ కమిటీ మెంబర్ కోనేటి సుమన్‌కుమార్, తాడిపత్రి వైకాపా ఇంచార్జీ బీరేంద్రవర్మ, పిచ్చాటూరు వైకాపా అధ్యక్షులు చలపతిరాజు, మాజీ అధ్యక్షులు హరిచంద్రారెడ్డి, సురుటుపల్లి ఆలయ అధ్యక్షులు ఎవిఎం బాలాజీరెడ్డి, మండల వైకాపా కన్వీనర్ ఇ సొరకాయులు, కోన ఛైర్మన్ ఇ సుబ్రమణ్యంయాదవ్, కోన మాజీ ఛైర్మన్ బత్తల భాస్కర్‌యాదవ్, మండల సచివాలయం కన్వీనర్ కోనేటి బాబు, నాయకులు కె సాయిరవికుమార్, సుబ్రమణ్యంరెడ్డి, అన్నాదొరై, ధర్మలింగం, మనోహర్, దిల్లీ, మోహన్, హేమచంద్రారెడ్డి, నాగూరు, ఏలుమలై, నాయకులు పాల్గొన్నారు.

## శ్రీవారిని దర్శించుకున్న... ఎస్‌పిడిసిఎల్ సిఎండిహరనాధరావు



తిరుమల, డిసెంబర్ 3ప్రభాతవార్తప్రతినిధి: కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిని ఆదివారం ఉదయం ఎస్‌పిడిసిఎల్ సిఎండి హరనాధరావు దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఎలక్ట్రికల్ డిఈ శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## జోరు వానలోనూ కార్తీక వనభోజనం

**-వేదోక్తంగా ఉత్సవర్లకు స్నపనతిరుమంజనం**





తిరుమల, డిసెంబర్ 3 ప్రభాతవార్తప్రతినిధి: పవిత్రమైన కార్తీకమాసం పురస్కరించుకుని ఆదివారం ఉదయం భారీ వర్షంలోనూ టిటిడి వనభోజన కార్యక్రమం నిర్వహించింది. ఆదివారం ఉదయం వైభవోత్సవమండపంలో శ్రీదేవిభూదేవి సమేత మలయప్పకు స్నపనతిరుమంజనం జరిపించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ పేష్కార్ శ్రీహరి, పోటు పేష్కార్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

## స్వర్ణముఖి నదీ పరివాహక ప్రాంతాలలో ఆర్డీఓ పర్యటన

**-తుఫాన్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచన**



తిరుపతిరూరల్, డిసెంబర్ 3 ప్రభాతవార్త: తుఫాన్ ప్రభావిత ప్రాంతాలు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తిరుపతి ఆర్డీఓ సూచించారు. ఆదివారం తిరుపతిరూరల్ మండలం యోగిమల్లవరం, తనపల్లి, కుంట్రపాకం గ్రామ పంచాయతీలలో పరిధిలలో స్వర్ణముఖి నది ప్రవహించే ప్రాంతాలతో పాటు లోతట్టు ప్రాంతాలను ఆర్డీఓ నిషాంత్‌రెడ్డి పర్యటించారు. మిచాంగ్ తుఫాన్ డిసెంబర్ 2 నుండి డిసెంబర్ 5వ తేదీ వరకు అత్యధిక వర్షపాతం నమోదయ్యే అవకాశాలు ఉన్నాయని, 50 నుంచి 75 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశాలు ఉన్నాయని, ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. తుఫాన్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని... ఎవరు భయపడ నవసరం లేదన్నారు. అధికారులందరూ అప్రమత్తమై ఉండాలని, ప్రజలందరూ అవగాహన కలిగి, జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా ఈనెల 4,5 తేదీలలో పిల్లలు, గర్భిణీ స్త్రీలు, చిన్నపిల్లల తల్లులు, వృద్దులు బయటకు రాకుండా జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రధానంగా గుడిసెల్లో ఉన్నవాళ్ళు, కచ్చా గృహాల్లో నివసిస్తున్న వాళ్ళు కూడా ఈ పునరావాస కేంద్రాలను వినియోగించుకోవాలని, ఎక్కడా కూడా ప్రాణనష్టం, ఆస్తి నష్టం జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని, ప్రజలు కూడా సహకారం అందించాలని కోరారు. ప్రజలందరూ ప్రభుత్వం ఇచ్చేటటువంటి సలహాలను పాటిస్తూన్నట్లయితే ఈ తుఫాన్‌ను సునాయాసంగా ఎదుర్కొవచ్చునని తెలిపారు. మరో రెండు రోజుల పాటు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ పర్యటనలో తిరుపతిరూరల్ తహశీల్ధార్ టివి.సుబ్రమణ్యం, డి.టి. శివకుమార్, తిరుపతిరూరల్ ఆర్.ఐ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జోరు వర్షంలోను కార్తీకదీపం



శ్రీకాళహస్తి, డిసెంబర్ 3 ప్రభాతవార్త : కార్తీమాసం సందర్భంగా శ్రీకాళహస్తీశ్వర్వామి ఆలయంలోని ఊంజల్‌సేవ మండపం ఎదురుగా ఆకాశదీపాన్ని శ్రీకాళహస్తీశ్వరస్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు కొండూరు సునీత తదితరులు విచ్చేసి ఆకాశదీపాన్ని వెలిగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్తీకమాసం శివకేశవులకు ఎంతో ప్రీతిపాత్రమైందని తెలిపారు. కార్తీకదీపాన్ని దర్శించుకోవడానికి ప్రతిరోజు స్థానికులే కాకుండా వివిధ ప్రాంతాలనుంచి వచ్చే భక్తులు దర్శించునే విధంగా ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. కార్యక్రమంలో ఆలయన ఎసి మల్లికార్జున ప్రసాద్, దేవస్థాన టెంపుల్ ఇన్‌స్పెక్టర్ హరియాదవ్, వేదపండితులు అర్ధగిరిస్వామి మరియు అర్చకులు మరియు దేవస్థానం సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## మిచాంగ్ తుఫానుతో జనజీవనం అస్తవ్యస్తం



నీటమునిగిన వేరుశనగ పంట

పుత్తూరురూరల్, డిసెంబరు 3 ప్రభాతవార్త: బంగాళాఖాతంలో ఏర్పడిన మిచాంగ్ తుఫాను కారణంగా జనజీవనం అస్తవ్యస్తమైంది. గత రెండు రోజులుగా వర్షాలు కురవడంతో ప్రజలు ఇళ్ళకే పరిమితం కావాల్సిన పరిస్థితి నెలకొంది. నగరి నియోజకవర్గం వ్యాప్తంగా శనివారం రాత్రి నుంచి ఎడతెరపి లేని వర్షాలు పడుతున్నాయి. దీంతో వాగులు, వంకలు పొంగి పొర్లుతుతున్నాయి. తొరూరు ప్రాంతంలో రైతులు మిరప పంటలో నీరు నిల్వ ఉండడంతో పంట దెబ్బతినే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. మరో రెండు రోజులు వర్షాలు ఉండడంతో మిరప, వేరుశనగ, పూల సాగు చేసిన రైతులు దిగాలు చెందుతున్నారు. తడుకు వద్ద రైల్వేలెవల్ క్రాసింగ్ వద్ద నిర్మించిన కింద వంతెనలోకి వర్షపునీరు చేరడంతో రాకపోకలకు ఇబ్బంది ఏర్పడింది. మరాఠిగేటు వద్ద ఇటీవల రైల్వేశాఖ ప్రహరీ నిర్మించడంతో సమీపంలోని గుట్ట నుంచి వచ్చే వర్షపునీరు రోడ్డుపై ప్రవహిస్తోంది. దీంతో రాకపోకలకు ఇబ్బందిగా మారింది. పుత్తూరులో 63.5 మి.మీ వర్షపాతం నమోదైనట్లు తహసీల్దార్ పరమేశ్వరస్వామి తెలిపారు.

## భారీ వర్షాల నేపధ్యంలో అప్రమత్తంగా ఉండాలి

**-వీడియో కాన్ఫరెన్సులో కలెక్టర్ దిశానిర్దేశం**



శ్రీకాళహస్తి, డిసెంబర్ 3 ప్రభాతవార్త : రానున్న 72గంటల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ హెచ్చరించిన నేపధ్యంలో జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి వీడియో కాన్ఫరెన్సు ద్వారా శ్రీకాళహస్తి మున్సిపల్ కమిషనర్‌కు పలు ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ రమేష్‌బాబు మాట్లాడతూ పట్టణంలో ఎక్కడ సమస్య వచ్చిన వెంటనే పరిష్కరించాలని తుఫాను ముప్ప తొలగేంత వరకు అందుబాటులో ఉండాలని ఆదేశాలు జారీ చేశారన్నారు. పట్టణంలో ఎక్కడ ఏ సమస్య వచ్చిన వెంటనే పరిష్కరించాలని పట్టణ ప్రజలు అత్యవసర దృష్ట్యా నీటి సరఫరాలో ఎలాంటి అవాంతరాలు కలిగిత డిఈఈ ఆర్.లలిత 9000030436, ఎఈ వి.సాయి సింధు 9100929870, పారిశుద్య విభాగంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఇ. శ్రీనివాసులు 90000 60797, బాలక్రిష్ట శానిటరీ ఇన్‌స్పెక్టర్ 8919351660లకు తెలియజేయాలన్నారు. అదేవిధంగా పురపాలక సంఘ కార్యాలయంలో కాల్ సెంటర్‌ను ఏర్పాటు చేసి 24గంటలు ప్రజలకు అధికారులు అందుబాటులో ఉండేవిధంగా చర్యలుతీసుకోవాలన్నారు. ప్రజలకు ఎలాంటి సమస్య వచ్చినా కాల్ సెంటర్ అధికారు ఎం.షర్మిలబేగం, జూనియర్ సఅసిస్టెంట్, షాజహాన్ 9908799039, కె.దివ్య హాసిని, మొహిద్దీన్ 8978219995, ఎం.శ్రీనివాసులు, షెహన్‌షా 9885307393లకు సమాచారం అందించాలన్నారు.

## బ్రాహ్మణ సమాజంచే వనభోజనం



తిరుపతిటౌన్, డిసెంబర్ 3 ప్రభాతవార్త : నగరంలోని శ్రీత్యాగరాజ మండలంలో ఆదివారం తిరుపతి బ్రహ్మణ సమాజంచే కార్తీక వనభోజనం కార్యక్రమం నిర్వహించారు. ఆ సంస్థ అధ్యక్షులు భామాస్ గ్రూప్ మోటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ కె.ఆర్.వెంకటాచలం, కార్యదర్శి కొత్తపల్లి అజయ్‌కుమార్ ఆధ్వర్యంలో వనభోజనం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ స్రవంతి ఐతరాజు రచించిన ప్రియేచారుశీలే ఇష్టపదుల గ్రంథాని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జాతాయ సంస్కృత విశ్వఇద్యాలయం ఉపకులపతి జిఎస్‌ఆర్ కృష్ణమూర్తి, వేదిక్ యూనివర్శిటీ ఉపకులపతి సదాశివమూర్తి, స్విమ్స్ ఆచార్య డాక్టర్ కుమార్, ఎస్‌వియు ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ పాల్గొన్నారు. ఆచార్య దక్షణామూర్తి మాట్లాడుతూ ఈ గ్రంథంలో ఉన్నది మధురభక్తి, జయదేవుడు అష్టపదులు లాగా ఇష్టపదులు రాసానన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా సాహితీవేత్తలు పలువురు పాల్గొరు.

# సంస్కరణల పేరిట విద్యారంగంలో వినాశకరమైన విధానాలు

**- రాష్ట్ర యుటిఎఫ్ గౌరవ అధ్యక్షులు కొమ్మెజు శ్రీనివాసరావు ధ్వజం**



జిల్లా యుటిఎఫ్ కార్యవర్గ సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర యుటిఎఫ్ గౌరవ అధ్యక్షులు కొమ్మెజి

చిత్తూరు, డిసెంబర్ 3 ప్రభాతవార్త: రాష్ట్రంలో ప్రభుత్వ పాలకులు సంస్కరణల పేరిట విద్యారంగంలో వినాశకరమైన విధానాలు అమలు చేస్తున్నారని రాష్ట్ర యుటిఎఫ్ గౌరవ అధ్యక్షుడు కొమ్మెజు శ్రీనివాసరావు ధ్వజమెత్తారు. చిత్తూరులో ఆదివారం జరిగిన జిల్లా యుటిఎఫ్ కౌన్సిల్ సమావేశానికి రాష్ట్ర యుటిఎఫ్ గౌరవ అధ్యక్షుడు కొమ్మెజు శ్రీనివాసరావు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ నూతన జాతీయ విద్యావిధానం ప్రవేశపెట్టి ప్రభుత్వ విద్యారంగంను నిర్వీర్యం చేయడానికి పాలకులు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. నూతన జాతీయ విద్యావిధానం అమలు పేరుతో ప్రభుత్వం జారీ చేసిన జిఓనెం.117 వద్ద రాష్ట్రంలో వేలాది పాఠశాలలు మూతపడ్డాయని, 11 వేల మంది ఉపాధ్యాయ పోస్టులు రద్దు అయ్యాయని ధ్వజమెత్తారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యారంగ నిర్వహణ బాధ్యతల నుండి తప్పుకోవడానికి ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటంతో ఒక్క సమస్య పరిష్కారానికి నోచుకోవడం లేదన్నారు. జూన్ నెలలో ఉపాధ్యాయ బదిలీలు జరిగాయని, అప్పటి నుండి క్యాడర్ స్ట్రెంత్ అప్డేషన్ పేరుతో 250 మంది టీచర్లకు ఐదు నెలల నుండి జీతాలు చెల్లించడం లేదన్నారు. ఏలూరు జిల్లాలో డిసెంబర్ 9, 10 తేదీల్లో రాష్ట్ర యుటిఎఫ్ 49వ కౌన్సిల్ సమావేశాలు జరుగనున్నాయని, ఇందులో విద్యారంగంలో పాలకులు చేపట్టిన సంస్కరణలపై చర్చిస్తామన్నారు. సిఎం వైఎస్ జగన్ ఎన్నికల హామీగా ఇచ్చిన సిపిఎస్ రద్దు పాత పెన్షన్ అమలు విధానంపై మాట తప్పి జిపిఎస్ విధానం అమలు చేయడంపై ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. రాష్ట్ర కౌన్సిల్ సమావేశాల్లో పాత పెన్షన్ విధానం అమలు కోసం పోరాట కార్యక్రమంను ఖరారు చేస్తామన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి విజయేంద్రరావు మాట్లాడుతూ టీచర్లు, ఉపాధ్యాయ సంఘ నేతలు, అధికారులు సమిష్టి కృషితో ఉత్తమ ఫలితాలు సాధించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర యుటిఎఫ్ కార్యదర్శి టి.రఘుపతిరెడ్డి, జిల్లా అధ్యక్షుడు సోమశేఖర్‌నాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి జివి రమణ, గౌరవ అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, సహ అధ్యక్షులు పిఆర్ మునిరత్నం, రెహానా బేగం, కోశాధికారి ప్రసన్నకుమార్, నాయకులు జగన్‌మోహన్‌రెడ్డి, కృష్ణమూర్తి, రెడ్డప్పనాయుడు, గాలి సురేష్, దక్షిణామూర్తి, ఎస్‌పి భాషా, దీనావతి, సిపి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

వార్త

ప్రభాతవార్తకు విలేకరులు కావలెను

తెలుగు దిన పత్రికా రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న వార్త దిన పత్రిక నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.

కావలసిన సెంటర్లు

తిరుపతి ప్రెస్‌క్లబ్, తిరుపతి ఎడ్యుకేషన్, తిరుపతి జిల్లా కలెక్టరెట్, తిరుచానూరు, చిత్తూరు టౌన్, చిత్తూరు జిల్లా కలెక్టరేట్, పలమనేరు, పుంగనూరు, పాలసముద్రం, నాయుడుపేట, ఓజిలి కేంద్రాల్లో పనిచేయుటకు.

మీ పూర్తి బయోడేటాతో...

వారం రోజుల లోపు ఈ క్రింది అడ్రస్సును సంప్రదించగలరు.

వార్త కార్యాలయం, మూడవ మైలురాయి, రేణిగుంటరోడ్డు, తిరుపతి. సెల్: 9848131880